మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | గురువారం | 23-10-2025 | సంపుటి : 14 | సంచిక :136 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Thursday | 23-10-2025 | Volume :14 | Issue:136 | Pages:8 | Cost : 3 |

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## పసిడి ధరల్లో భారీ తగ్గుదల



**ఇంటర్నెట్ డెస్క్:** బంగారం ధరల్లో నేడు రికార్డు స్థాయిలో తగ్గుదల నమోదైంది. ఇటీవల వరకూ చుక్కలను అంటిన ధరలు నేడు హైదరాబాద్ సహా దేశంలోని పలు నగరాల్లో నేలకు దిగొచ్చాయి బుధవారం సాయంత్రం ఆరు గంటల సమయంలో దేశంలోని ప్రధాన నగరాల్లో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధరలు సగటున రూ. 1,25,500కు చేరుకున్నాయి. కిలో వెండి ధర రూ. 1.6 లక్షలకు చేరుకుంది.

2లో

# నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం

## కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం



**హైదరాబాద్, అక్టోబర్ 22 (నమస్తే హైదరాబాద్):** గురువారం నాడు తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ అవ్వనుంది. ఈ సమావేశంలో బీసీ రిజర్వేషన్లు, స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకోనుంది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు, సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం న్యాయ నిపుణుల కమిటీ వేసింది. న్యాయ నిపుణుల రిపోర్ట్ ప్రభుత్వానికి చేరింది. కేబినెట్ ఈ నివేదికపై చర్చించి బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై సమాలోచనలు జరపనుంది.

అంతేకాదు.. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న ఇద్దరు పిల్లల నిబంధనను రద్దు చేసే ఆర్డినెన్స్‌కు మంత్రివర్గం ఆమోదం తెలపనుంది. ఎస్ఎల్‌బీసీ పునరుద్ధరణ, కాళేశ్వరం పునరుద్ధరణ, తుమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల నిర్మాణం సహా పలు నీటి పారుదల ప్రాజెక్టులపై కేబినెట్ చర్చించనుంది. అలాగే ఎస్ఆర్ఎస్పీ రెండో దశకు రామిరెడ్డి దామోదర్ రెడ్డి పేరుకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. వీటితోపాటు మరికొన్ని ప్రభుత్వ పాలసీ విధానాలపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది.

# జూబ్లీహిల్స్ బైపోల్ నామినేషన్ల స్క్రూటినీలో హైడ్రామా..





**హైదరాబాద్, అక్టోబర్ 22 (నమస్తే హైదరాబాద్):** హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ బైపోల్ నామినేషన్ల ఘట్టమే రసకందాయంగా మారింది. మొత్తం 211 మంది అభ్యర్థులు ఈ ఉపఎన్నికకు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే, ప్రధాన అభ్యర్థులైన బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత.. కాంగ్రెస్ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ నామినేషన్‌పై అభ్యంతరాలు లేవనెత్తడంతో వాతావ రణం మరింత వేడెక్కింది. రిటర్నింగ్ అధికారి రెండు పార్టీల అభ్యర్థుల నామినేషన్లను ధృవీకరించడంతో ఈ వివాదం కొలిక్కి వచ్చింది. టీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఖాళీ అయిన ఈ సీట్ కోసం ఎన్నిక నవంబర్ 11న జరగనుంది. ఐటీ, ఫైనాన్షియల్ హబ్‌గా పేరుగాంచిన ఈ నియోజకవర్గం, 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ హ్యాట్రిక్ విజయం సాధించారు. మాజీ క్రికెట్ కెప్టెన్ మహమ్మద్ అజ్హరుద్దీన్‌ను (కాంగ్రెస్) 16,337 ఓట్ల తేడాతో ఓడించారు. జూన్ 8న గోపీనాథ్ గుండె పోటుతో మరణించడంతో ఈ సీట్ ఖాళీ అయింది. బీఆర్ఎస్, సానుభూతి ఫ్యాక్టర్‌ను అనుకూలంగా మార్చుకోవాలని గోపీనాథ్ భార్య మాగంటి సునీతను బరిలోకి దిగారు. యువనేత వి.నవీన్ యాదవ్‌ను కాంగ్రెస్ తమ అభ్యర్థిగా ప్రకటించింది. బీజేపీ నుంచి, ఆ పార్టీ మాజీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి తిరిగి బరిలో ఉన్నారు. ఈ బైపోల్‌కు అక్టోబర్ 15 నుంచి 21 వరకు నామినేషన్ల దాఖలుకు అవకాశం ఇచ్చారు. ఈ క్రమంలో షేక్ పేట్ ఎంఆర్ఓ కార్యాలయంలో జరిగిన నామినేషన్ పరిశీలనలో హైడ్రామా నెలకొంది. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత తన తరఫు న్యాయవాది ద్వారా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ (ఫామ్ 2%దీ%)పై అభ్యంతరాలు లేవనెత్తారు. ఫామ్ 26 (అఫిడవిట్)లో మొదటి మూడు పేజీల కాలమ్‌లలో (వివరాలు నింపడం, ఆస్తి-ఆదాయ వివరాలు) తప్పులు ఉన్నాయని, నిర్దేశిత కాలమ్‌లు ఖాళీగా ఉన్నాయని వాదించారు. ఇదే కారణంతో పలు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించారనీ ఆమె రిటర్నింగ్ అధికారి దృష్టికి తెచ్చారు.

2లో

## బీఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి వస్తుంది:

**హైదరాబాద్, అక్టోబర్ 22 (నమస్తే హైదరాబాద్):** కాంగ్రెస్ సర్కార్ పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుమండిపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశారన్నారు. బుధవారం సిద్ధిపేటలో ఆయన పర్యటించారు. పట్టణంలోని 7వ వార్డులోని కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరారు. మాజీ మంత్రి హరీశ్ రావు సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలను మోసం చేసిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పింఛన్ 4000 ఇస్తా అని మాట తప్పింది. కేసీఆర్ రూ.200పెన్షన్ ను రూ.2 వేలు చేస్తా అన్నాడు. చెప్పిన

2లో



# ఎల్లుండి ఎమ్మెల్యేల విచారణ



**హైదరాబాద్, అక్టోబర్ 22 (నమస్తే హైదరాబాద్):** తెలంగాణ ప్రస్తుత రాజకీయాల్లో కీలక అంశంగా మారిన ఫిరాయింపుల వ్యవహారం తుది దశకు చేరుతోంది. పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) ఎమ్మెల్యేల అనర్హతపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎల్లుండి నుంచి చివరి దశ విచారణలు చేయబోతున్నారు. ఈనెల 24 వ తేదీ నుంచి ప్రారంభమయ్యే విచారణల సమయంలో అసెంబ్లీ పరిసరాల్లో ఆంక్షలు అమలు చేస్తున్నారు. ఇప్పటికే నలుగురు ఎమ్మెల్యేల క్రాస్-ఎగ్జామినేషన్ పూర్తయిన నేపథ్యంలో, మిగిలిన కేసులు ఈ వారంలో ముగియనున్నాయి. భారత రాజ్యాంగ పదో అనుసూచి (ఫిరాయింపు నిరోధక చట్టం) ప్రకారం స్పీకర్ విచారణలు చేస్తున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారంటూ ఫిరాయింపు ఆరోపణలు మొదలయ్యాయి. ఈ విషయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కల్వకుంట్ల సంజయ్, చింతా ప్రభాకర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులు స్పీకర్‌కు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 29, 2025 నుంచి విచారణలు ప్రారంభమై, అక్టోబర్ 1 వరకు మొదటి దశ పూర్తయింది.

ఇప్పటికే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, పఠాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వంటి నలుగురు ఎమ్మెల్యేల క్రాస్-ఎగ్జామినేషన్ ముగిసింది. ఈ ఎమ్మెల్యేలు తమ తరపు న్యాయవాదులతో సహా స్పీకర్ ముందు హాజరై, తాము బీఆర్ఎస్‌లోనే ఉన్నామని, ఫిరాయింపు జరగలేదని తమ వాదనలు వినిపించారు. అయితే, పిటిషనర్లైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాటికి సంబంధించిన ఆధారాలు, అఫిడవిట్లు, వీడియోలు సమర్పించారు. ఇక, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈనెల 24వ తేదీ నుంచి మిగిలిన నాలుగు కేసులపై మౌఖిక వాదనలు వినాలని నిర్ణయించారు. ప్రతి కేసులో ఇరు వర్గాలు (పిటిషనర్లు, ప్రతివాదులు) తమ వాదనలు వినిపిస్తారు.

ఈనెల 24న ఉదయం 11 గంటలకు కల్వకుంట్ల సంజయ్ వర్సెస్ టి ప్రకాష్ గౌడ్ కేసు విచారణ

మధ్యాహ్నం 12 గంటలకు చింతా ప్రభాకర్ వర్సెస్ కాలే యాదయ్య కేసు విచారణ

మధ్యాహ్నం రెండు గంటలకు చింతా ప్రభాకర్ వర్సెస్ గూడెం మహిపాల్ రెడ్డి కేసు విచారణ

మధ్యాహ్నం మూడు గంటలకు పల్లా రాజేశ్వర్ రెడ్డి వర్సెస్ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కేసు విచారణ

ఎమ్మెల్యేల విచారణ నేపథ్యంలో ఈనెల 24 నుంచి 31 వరకు అసెంబ్లీ పరిసరాల్లో ఆంక్షలు

# బకాయిలు అడిగితే బ్లాక్ మెయిలా..

## ప్రభుత్వంపై బండి సంజయ్ ఆగ్రహం



**హైదరాబాద్, అక్టోబర్ 22 (నమస్తే హైదరాబాద్):** కాంగ్రెస్ ప్రభుత్వానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అల్టిమేటం జారీ చేశారు. బకాయిలు చెల్లింపు విషయంలో ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బకాయిలు అడిగితే బ్లాక్ మెయిల్ చేస్తున్నారని... విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నారని మండిపడ్డారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్య శ్రీ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలరాస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. బకాయిలు చెల్లించాల్సిందే అంటూ పట్టుబడిన బండి సంజయ్.. ప్రభుత్వానికి పలు అంశాలపై ప్రశ్నల వర్షం కురిపించారు.

మాట తప్పే వాళ్లనేమనాలి...

'బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులతో బ్లాక్ మెయిల్ చేస్తారా? విద్యార్థులు, యాజమాన్యాల భవిష్యత్తుతో చెలగాటమాడతారా? బ్లాక్ మెయిల్ చేస్తే చూస్తూ ఊరుకుంటామా? కమీషన్లు రావనే సాకుతో బకాయిలు చెల్లించడం లేదా? అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని కూడా కాలరాస్తారా? పదేపదే ఇచ్చిన మాటను తప్పే వాళ్లను ఏమనాలి? బీహార్ ఎన్నికలకు పైసలు ఇక్కడి నుండే పంపుతున్నారు కదా? విద్యార్థుల భవిష్యత్తు కోసం బకాయిలు చెల్లించలేరా? ఈసారి తక్షణమే బకాయిలు మొత్తం చెల్లించాల్సిందే.. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు తప్పవు' అంటూ హెచ్చరించారు.

విద్యార్థులు, యాజమాన్యాలతో కలిసి మంత్రులను రోడ్లపై తిరగనీయమని వార్నింగ్ ఇచ్చారు. యాజమాన్యాలూ..... ప్రభుత్వానికి భయపడి సమ్మె విరమిస్తే అంతే సంగతులు.. భవిష్యత్తులో ఎవరూ

2లో

# చెక్ పోస్ట్‌ల మాటున గత పదేళ్లలో పాపాల పుట్టలా అవినీతి

**హైదరాబాద్, అక్టోబర్ 22 (నమస్తే హైదరాబాద్):** చెక్ పోస్ట్‌ల మాటున గత పదేళ్లలో పాపాల పుట్టలా అవినీతి జరిగిందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఇప్పటికే వాహన్, సారథిలో 28రాష్ట్రాలు ఉన్నాయి. గత 10 సంవత్సరాలుగా తెలంగాణ ఎందుకు చేరలేదు? అని పొన్నం ప్రశ్నించారు. 'ఇప్పుడు మేము వాహన్, సారథిలో చేరాం. డేటా ట్రాన్స్‌ఫార్మింగ్ జరుగుతోంది. వాహన్ అమలు చేస్తున్నాం.. సారథి అమలు చేస్తాం.. చెక్ పోస్టులు రద్దు చేసినా వాహనాల్లో అక్రమ రవాణా జరగకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎక్కువగా చేస్తాం' అని పొన్నం చెప్పారు.'వాహన్' ఇంకా 'సారథి' అనేవి భారత ప్రభుత్వ రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ రూపొందించిన డిజిటల్ ట్రాన్స్‌పోర్ట్ ప్లాట్‌ఫార్మ్‌. ఇవి దేశవ్యాప్తంగా వాహన రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్‌లకు సంబంధించిన వ్యవస్థలను పూర్తిగా ఆన్‌లైన్‌లోకి తీసుకురావడానికి రూపొందించారు. 1. వాహన్ ముఖ్య ఉద్దేశ్యం.. దేశవ్యాప్తంగా వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఒకే డిజిటల్ ప్లాట్‌ఫార్మ్ లోకి తీసుకురావడం. 2. సారథి స్కీమ్.. డ్రైవింగ్ లైసెన్స్ కోసం ప్రవేశపెట్టారు.ఢిల్లీ పొల్యూషన్ పరిస్థితి ఇక్కడ లేకుండా ఉండడానికి 'ఈవీ' పాలసీ తీసుకొచ్చాం. నగరంలో 20 వేల ఎలక్ట్రిక్ ఆటోలకు అనుమతి ఇచ్చాం. ఆటోలకు

2లో



# జూబ్లీహిల్స్ బైపోల్ నామినేషన్ల స్క్రూటినీలో హైడ్రామా..

రిటర్నింగ్ అధికారి పి.సాయిరాం ఈ అభ్యంతరాలను పరిశీలించారు. మొదట్లో నవీన్ యాదవ్‌ను కార్యాలయంలోనే ఆపి, విచారణ చేశారు. నామినేషన్ అంగీకరించకుండా 'మళ్లీ పిలుస్తాం' అని పక్కన పెట్టారు. అయితే, వివరాలను తనిఖీ చేసిన తర్వాత, నవీన్ యాదవ్ మూడు సెట్ల నామినేషన్లు, అఫిడవిట్లు సరైనవని ధృవీకరించారు. అలాగే, సునీత నాలుగు సెట్ల నామినేషన్లు కూడా ఆమోదయోగ్యమని ప్రకటించారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. 'నా మూడు సెట్ల నామినేషన్లు ఆమోదించారు. బీఆర్ఎస్ అభ్యర్థి పనికిమాలిన అబ్జెక్షన్లు చేశారు. అఫిడవిట్లు సరైనవని ఆర్వో తెలిపారు. మేము ఎవరి అఫిడవిట్‌పై అభ్యంతరాలు లేవనెత్తలేదు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తోంది. మేము ఎవరి పర్సనల్ విషయాలపై కామెంట్స్ చేయలేదు, చేయను. నా దృష్టి నియోజకవర్గ అభివృద్ధి మీదే. యువత, మహిళల అభివృద్ధికి పనిచేస్తాను' అంటూ నవీన్ స్పష్టం చేశారు.
ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నామినేషన్ విత్‌డ్రా కోసం అక్టోబర్ 24 వరకు అవకాశం ఉంది. నవంబర్ 11న పోలింగ్, 14న కౌంటింగ్ జరగనుంది. ఈ ఉపఎన్నిక కోసం 400 పోలింగ్ బూత్‌లకు అదనపు సిబ్బందిని కేటాయించారు.

# పసిడి ధరల్లో భారీ తగ్గుదల

హైదరాబాద్‌లో ప్రస్తుతం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,25,250గా ఉంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,14,840గా ఉంది. కిలో వెండి ధర రూ.1,58,000లకు దిగొచ్చింది. నిన్న ఇదే సమయానికి నగరంలో 24 క్యారెట్ పసిడి ధరలు సుమారు రూ.1,32,000గా ఉన్న విషయం తెలిసిందే. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లోనూ బంగారం ధరల్లో భారీ తగ్గుదల కనిపించింది. గత 12 ఏళ్లల్లో తొలిసారిగా నేటి ఇంట్రాడేలో ఏకంగా 6.3 శాతం మేర ఔన్స్ బంగారం ధర పడిపోయింది. ప్రస్తుతం 4 వేల డాలర్ల వద్ద తచ్చాడుతోంది. ఇటీవల కాలంలో బంగారం, వెండి ధరల్లో భారీగా పెరుగుదల కనిపించింది. ఈ నేపథ్యంలో ధరలు తాజాగా టెక్నికల్ కరెక్షన్స్‌కు లోనైనట్టు చెబుతున్నారు. దీనితో పాటు మదుపర్లు లాభాల స్వీకరణకు దిగడం, చక్కబడుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు, బలపడుతున్న డాలర్, అమెరికా, చైనా మధ్య వాణిజ్య చర్చలు మళ్లీ మొదలవుతాయన్న అంచనాలు బంగారం, వెండికి డిమాండ్ తగ్గించాయన్న అంచనాలు ఉన్నాయి.

# బకాయిలు అడిగితే బ్లాక్ మెయిలా.. ప్రభుత్వంపై బండి సంజయ్ ఆగ్రహం

అండగా నిలబడే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ బకాయిలపైనా రోడ్డెక్కడం తథ్యమని వెల్లడించారు. మంత్రులు ప్రతి పనికి కమీషన్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ సొమ్మును కాంగ్రెస్ హైకమాండ్‌కు కప్పం కడుతున్నారంటూ బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
కాగా.. ఈరోజు ఉదయం హైదరాబాద్‌లోని నల్లకుంట శంకర్‌మఠ్‌కు చేరుకున్న బండి సంజయ్.. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విదుశేఖర భారతి స్వామి ఆశీస్సులను కేంద్రమంత్రి అందుకున్నారు.

# బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుంది:

మాటను అమలు చేసి మాట నిలబెట్టుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మహిళలకు మహాలక్ష్మి కింద రూ.2500, తులం బంగారం అన్నారు. చివరకు కాంగ్రెస్ పార్టీ మాట తప్పింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ ఆసుపత్రి లో కేసీఆర్ కిట్టు కూడా ఇవ్వడం లేదు. అలానే బీఆర్ఎస్ ప్రభుత్వంలో సిద్దిపేటను దేశానికి ఆదర్శంగా నిలిపాను. రాబోయే రోజుల్లో సిద్ధిపేటను మరింత అభివృద్ధి చేసుకుందాం. సిద్దిపేటలో మంచి నీళ్ల కు శాశ్వత పరిష్కారం చేశాం. వచ్చే ఎన్నికల్లో గెలిచి...కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది' అని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు.

# చెక్ పోస్ట్‌ల మాటున గత పదేళ్లలో పాపాల పుట్టలా అవినీతి: మంత్రి పొన్నం ప్రభాకర్

10 వేలు చొప్పున అనుమతి ఇచ్చాం. 25 వేల రేటిరో ఫిటింగ్ ఆటోలకు అనుమతి ఇచ్చాం. రాష్ట్రంలో 'వాహన్' అమలవుతోంది. 'సారథి' త్వరలోనే తీసుకొస్తాం. 'స్క్రాపింగ్ పాలసీ' తీసుకొచ్చాం. వాహనాలకు కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేడియం స్టిక్కర్స్ అమలయ్యేలా తెచ్చాం. %ూ×% టెక్నాలజీను ఉపయోగించి రవాణా శాఖ కార్యాలయాల్లో రికార్డ్ చేస్తూ రెగ్యులర్ గా వచ్చే వాళ్ళని నోట్ చేసి.. హెడ్ ఆఫీస్ కి అలెర్ట్ చేస్తుంది. అలాంటి వాటిని నిరోధించడానికి ఏఐ ఉపయోగిస్తున్నాం. వెహికిల్ ట్రాకింగ్ ప్రాసెస్ కొనసాగిస్తున్నాం. డ్రైవింగ్ మీద మంచి నైపుణ్యాలు పెంచడానికి అవగాహన కలిగించడానికి కార్యక్రమాలు చేస్తున్నాం. రోడ్ సేఫ్టీ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పిస్తున్నాం. రోడ్ సేఫ్టీ చిల్డ్రన్ అవేర్నెస్ పార్క్ లు ఏర్పాటు చేస్తున్నాం. నాచారం పార్క్ ను గవర్నర్ ప్రారంభించారు. కరీంనగర్ లో కూడా ప్రారంభించుకున్నాం. ఆటోమేటిక్ డ్రైవింగ్ లైసెన్స్ సిస్టమ్ తీసుకొస్తున్నాం. టూరిజం వెహికల్స్ డబుల్ నెంబర్ ప్లేట్ తో పోతున్నాయనే ఆరోపణల నేపథ్యంలో హై సెక్యూరిటీ ప్లేట్స్ తీసుకొస్తున్నాం. రోడ్ సేఫ్టీ క్లబ్స్ ద్వారా.. జూనియర్, డిగ్రీ, ఇతర కాలేజీలలో అవగాహన కల్పించేలా ఏర్పాటు చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం 'క్యాష్ లెస్ ట్రీట్మెంట్' కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. దాని అమలు పై మెడికల్, పోలీస్, నేషనల్ హైవేస్ తో సమీక్షా సమావేశం జరిగింది. రవాణా శాఖ రెవెన్యూ కలెక్షన్ చేసే డిపార్ట్మెంట్ లో 112 మంది %ూవీఎ×% లను నియమించి వారికి శిక్షణ ఇచ్చాం. నలుగురు ఆర్టీవో లు గ్రూప్ 1 ద్వారా వచ్చారు. రవాణా శాఖకు ఒక లోగో తీసుకొచ్చాం. తెలంగాణ పోలీస్, ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ మాదిరి లోగో తీసుకున్నాం. %ఋ% ను %ు+% గా మార్చాం. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలి. ఇల్లీగల్, ఓవర్ లోడింగ్ ఎన్ఫోర్స్ మెంట్ పై కఠినంగా వ్యవహరిస్తున్నాం. చెక్ పోస్టులు రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ ప్రజలకు చేరువ చేస్తున్నాం. రాష్ట్రంలో1.7 కోట్ల వాహనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నాం. డిపార్ట్మెంట్ లో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. పాత వాహనాలు, డబుల్ నంబరింగ్ అరికట్టడానికి మైనింగ్, ఇతర వాహనాలను మొదటి దశలో చూస్తున్నాం. రవాణా శాఖలోని 63 కేంద్రాల్లో కెమెరాల ద్వారా పర్యవేక్షణ జరుగుతుంది. బ్రోకర్ వ్యవస్థను అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నాం. పోలీస్ శాఖ, ఆర్టీసీ, ఇతర విభాగాలలోని పాత వాహనాలను స్క్రాప్ కి పంపించాలని లేఖ రాశాం. చెక్ పోస్టులను రద్దు చేయాలని నేనే ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోయి కేబినెట్ లో పెట్టడం జరిగింది. వచ్చే ఆదాయాన్ని ఆన్లైన్ ద్వారా చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నాం. గత 10 సంవత్సరాల్లో పాపాల పుట్ట లాగ అవినీతి జరిగింది. 'వాహన్', 'సారథి'లో 28 రాష్ట్రాలు ఉన్నాయి. గత 10 సంవత్సరాలుగా తెలంగాణ ఎందుకు చేరలేదు? ఇప్పుడు మేము 'వాహన్', 'సారథి'లో చేరాం. డేటా ట్రాన్స్ఫర్మింగ్ జరుగుతుంది. 'వాహన్' అమలు చేస్తున్నాం. 'సారథి' అమలు చేస్తాం. చెక్ పోస్టులు రద్దు చేసిన తరుణంలో వాహనాల్లో అక్రమ రవాణా జరగకుండా ఎన్ఫోర్స్మెంట్ ఎక్కువ చేస్తాం.' అని మంత్రి పొన్నం వెల్లడించారు.

# ఖబర్దార్ గాదరి కిషోర్ ..! తుంగతుర్తి కాంగ్రెస్ నాయకులు

**తిరుమలగిరి అక్టోబర్ 22 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):**హైదరాబాద్ లోని బీ.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డి పై, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పై, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ పై, మంత్రి కొండ సురేఖ పై చేసిన వ్యాఖ్యల పట్ల తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు.
తిరుమలగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ చారి, తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, నూతనకల్ మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలు నిన్ను 50 వేల పైచిలుకు మెజార్టీతో ఓడ కుట్టిన కూడా బుద్ధి రాలేదు అని మా కాంగ్రెస్ పార్టీ సీఎం మంత్రులపై ఎంపీపై మాట్లాడిన తీరు నీ భాష మార్చుకోవాలని లేకుంటే తుంగతుర్తి నియోజకవర్గం లో అడుగు కూడా పెట్టనీయమని హెచ్చరించారు.
మాజీ సీఎం కెసిఆర్ బిడ్డ కవిత ప్రెస్ మీట్ పెట్టి మీ నాయకులు హరీష్ రావు పెద్ద అవినీతిపరుడు అని చెప్పినప్పుడు నువ్వు ఎక్కడ ఉన్నావు అని గుర్తు చేశారు.
కాళేశ్వరంలో అవినీతి జరిగిందని మాజీ సీఎం కేసీఆర్ బిడ్డ మాట్లాడినప్పుడు నువ్వు ఎక్కడ పడుకున్నావ్ గాదరి కిషోర్ అని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం లో




నిన్ను దొంగ నోట్ల కిషోర్, భూకబ్జాల కిషోర్, నయీమ్ గ్యాంగ్ కిషోర్, ఇసుక మాఫియా కిషోర్ అని అంటారని ఆరోపించారు నీకు లేని ముద్రలు లేవని ఘాటుగా విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ హయంలో నియోజకవర్గంలో నువ్వు చేసిన అవినీతి పట్ల ప్రజలు తిరస్కరించి పంపించారని గుర్తు చేశారు. మా కాంగ్రెస్ నాయకులపై ఏ ఒక్కరిపై కూడా మాట్లాడే అర్హత నీకు లేదని మండిపడ్డారు.

# మాధవ హిల్స్ లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.బుధవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మాధవ హిల్స్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీలో జలమండలి అధికారులతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా మాధవ హిల్స్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో నిత్యం డ్రైనేజి పొంగి పొర్లుతుంది అని , ఔట్ లెట్ సరిగ్గా లేక రోడ్లపై ప్రవహిస్తుందని , డ్రైనేజి సమస్య తీవ్రమైందని, ఔట్ లెట్ సమస్యను పరిష్కరించి డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని, సీసీ రోడ్డు వేయాలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపరచాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, డ్రైనేజి సమస్య కు శాశ్వత పరిష్కారం చూపుతామని, మ్యాన్ హోల్ నుండి మ్యాన్ హోల్ వరకు పూడిక తీసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అన్నారు. ఔట్ లెట్ సమస్య ను త్వరితగతిన పరిష్కరించాలని జలమండలి అధికారులకు సూచించారు. అవసరమున్న చోట మ్యాన్ హోల్స్ పునరుద్ధరించాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన, డ్రైనేజి, రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని, త్వరలోనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాధవ హిల్స్ కాలనీ వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ భారీ మెజారిటీతో గెలుపొందుతారు : బన్నాల ప్రవీణ్ ముదిరాజ్





**ఉప్పల్, అక్టోబర్ 23 ( నమస్తే హైదరాబాద్ ):** జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని ఎల్లారెడ్డి గూడ మరియు శ్రీనగర్ కాలనీ లోని 294,295,296. పోలింగ్ బూత్ లలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా ఎల్లారెడ్డి గూడ, శ్రీనగర్ కాలనీ బిఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతలిగోపీనాథ్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి ప్రభుదాస్, ఉప్పల్, మహేశ్వరం నియోజకవర్గం నాయకులతో కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ ఇంటి తలుపు తట్టిన ప్రతి ఒకరు కెసిఆర్ మళ్ళీ రావాలి కెసిఆర్ మళ్ళీ సీఎం కావాలి మేము ఖచ్చితంగా మాగంటి సునీత కారు గుర్తుకే ఓటు వేస్తామని బహిరంగంగా చెబుతున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 420 హామీలు ఇచ్చారు ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చాలేదనీ మమ్మల్ని మోసం చేశారని మాగంటి సునీత గారికి కారు గుర్తు కు ఓటు వేసి వాళ్లకు బుద్ధి చెప్తామని అంటున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీనగర్ కాలనీ ఇంచార్జ్ ఎక్స్ కార్పొరేటర్ మహేష్ యాదవ్, ప్రభుదాస్ ,దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ పోలింగ్ బూత్ ఇంచార్జీలు ఎద్దుల కొండల్ రెడ్డి, చేర్యాల శ్రీనివాస్ , మాస శేఖర్, కోకొండ జగన్,శ్యామ్,బంటి,సాయి, మరియు స్థానిక నాయకులు పెద్ద ఎత్తున ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

# తుంగలో తొక్కుతున్న నిబంధనలు.... ప్రమాదాలు జరిగాక అయ్యో పాపం అనడం ఎందుకు....

## ప్రమాదాలు జరగకముందుకే.. ప్రమాదాలు అరికట్టే బాధ్యత ఎవరిది...?



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలోను నియోజకవర్గాలలో అధికలోడుతో ఎలాంటి సేఫ్టీ లేకుండా ప్రమాదం అధిక లోడుతో గ్రానైట్ రాళ్లను తరలిస్తున్న ఒక ట్రాక్టర్ ఇది ఒక్కటే కాదు రోడ్లమీద కనిపించనివి ఎన్నో . ఒక్క రాయి ప్రమాదవస్తు కింద పడితే ఎవరు బాధ్యత వహిస్తారు. వీటిని అరికట్టవలసిన బాధ్యత ఎవరిపై ఉంది. అసలు సంబంధిత అధికారులు ఎక్కడ ఉన్నారు. అనే అంశం ప్రశ్నగా మిగులుతుంది. వారికి జీతాలపై ఉన్నంత ధ్యాస. ప్రజల ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత లేదు అనే విషయం తేటతెల్లుగా అర్థమవుతుంది. ఇది ఒకటే కాదు వెలుగులోనికి రానివి మరెన్నో... అక్రమంగా ఇసుక రవాణా సేఫ్టీ లేకుండా ప్రయాణం. పైన ఒక కవర్ కప్పి తరలించాలి. అది ఏది అయినా ఇసుకైనా మట్టి అయినా వాహనాదారులకు ఇబ్బంది కలిగించే ఏది అయినా తరలించేటప్పుడు టిప్పర్లైతేముంది లారీలైతేముంది ట్రాక్టర్లు తదితర వంటి వాహనాలు ఏదైనా సరే. వాహనం వెనకాల నుండి వచ్చే ఇరుపక్కల ప్రయాణించే వాహనాలకు ప్రయాణించేటప్పుడు అందులో ఉన్న గ్రానైట్ అయితే ఏముంది మన్ను. మట్టి. అయితే ఇసుక. ఏదైనా ప్రమాదవస్తు కింద పడ్డ గాలి వచ్చి వాహనాదారులపై లేదా పాదాచారుల కండల్లో కానీ వారి పైన పడ్డ తరువాత పరిస్థితి ఏంటి. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే లాభమేంటి. జరగవలసిన ప్రమాదం జరిగిన తర్వాత అయ్యో పాపం అంటే లాభమేంటి. ముందే టాపిక్ రూల్స్ నియమ నిబంధనలు పాటించని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఇలాంటి ఇసుక ట్రాక్టర్ల పై గ్రానైట్ తరలిస్తున్న ట్రాక్టర్ల పై టిప్పర్లపై చట్టపరంగా చర్య తీసుకుని సీజ్ చేస్తే మరొకరు ఇలాంటివి చెయ్యాలి భయం కలిగించేలా చర్యలు తీసుకోవాలి తరలించాలి అంటే చట్టాలు గుర్తుకొస్తాయి గుర్తుకు వచ్చే విధంగా అధికారులు స్పందించి ఈ కథనంతోనైనా చర్య తీసుకుంటారు అని తేట తెల్లగా మీ ముందుకు తీసుకొస్తున్నాము. ఈ వాహనాల వల్ల ప్రజలకే కాదు మీరు కూడా రోడ్లపై ప్రయాణిస్తూ ఉంటారు మీకు ఏదైనా ప్రమాదం జరిగిన అప్పుడు బాధ్యత ఎవరు వహిస్తారు ఏది ఏమైనా ప్రమాదం జరగకముందుకే చర్యలు తీసుకుంటే బాగుంటుంది అని ప్రజలు వాహనదారులు అధికారులను కోరుతున్నారు.

# నల్గొండలో పి ఆర్ టి యు టి ఎస్ సర్వసభ్య సమావేశం- పింగళి శ్రీపాల్ రెడ్డి ఎమ్మెల్సీ

**నమస్తే హైదరాబాద్ :** నల్గొండ జిల్లా కేంద్రంలోని చిన్న వెంక రెడ్డి ఫంక్షన్ హాల్లో బుధవారం యాక్టివ్ టి ఏ సర్వసభ సమావేశం శ్రీ కాలం నారాయణరెడ్డి అధ్యక్షున నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి హాజరై మాట్లాడారు ఉపాధ్యాయుల సంక్షేమ కొరకు, ఇతరత డి ఎ పెంపుదల టెట్ అర్హత స్త్రీలకు క్యాజువల్యాస్ భవిష్యత్తులో ప్రతి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సమస్య వచ్చినా అండగా ఉంటానని మాట్లాడాను ఈ కార్యక్రమంలో శ్రీ మేకల జానారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, సుంకరి భిక్షం గౌడ్, మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ, పేరి వెంకటరెడ్డి రాష్ట్ర అధ్యక్షులు మాజీ, పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి నిత్యవసరాలు సాయం.... వెంకోజి కానిస్టేబుల్ ఊరుకొండ..



**నమస్తే హైదరాబాద్ :** ఊరుకొండ గ్రామానికి చెందిన గడ్డం మహేందర్ గుండెపోటుతో ఇటీవల మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న ఊరుకొండ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న వెంకోజీ కానిస్టేబుల్ ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి వారి అవసరాల నిమిత్తం నిత్యవసరాల సామాగ్రిని వారికి అందించారు. ఊరుకొండ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న వెంకోజీ కానిస్టేబుల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మాడ్గుల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు మరియు సస్పెక్ట్ షీటర్లు పై ఆకస్మిక తనిఖీ...సిఐ వేణుగోపాల్..






**నమస్తే హైదరాబాద్ :** బుధవారం మాడ్గుల్ పోలీస్ స్టేషన్ సిఐ టి.వేణుగోపాల్. ఎస్ఐ నాగరాజు మరియు ఎస్ఐ రాఘవేందర్ లతో కలిసి మాడ్గుల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్ల మరియు సస్పెక్ట్ షీటర్ల పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా వారి ప్రవర్తన, హాజరు, కదలికలు మరియు సామాజిక కార్యకలాపాలను సమీక్షించి, చట్ట విరుద్ధ చర్యలు చేపట్టకుండా కఠినంగా హెచ్చరించారు.ఈ సందర్భంగా మాడుగుల సీఐ వేణుగోపాల్ మాట్లాడుతూ, ప్రజల భద్రత మరియు శాంతి భద్రతను కాపాడడంలో పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారని, రౌడీ షీటర్లు మరియు సస్పెక్ట్ షీటర్లపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని మాడుగుల సీఐ వేణుగోపాల్ తెలిపారు.

## తోటి స్నేహితునికి ఆర్థిక సాయం... మరోసారి స్నేహితుల గొప్పతనం చాటుకున్న.... పదవ తరగతి బ్యాచ్..



**నమస్తే హైదరాబాద్ :** చారకొండ మండలం నెమలిగుంట తండాకు చెందిన మూడవత్ నోకియా కు ఇటీవల యాక్సిడెంట్ జరిగింది మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్లోని ఓవైసీ ప్రైవేట్ హాస్పిటల్ లో కిత పొందుతున్నాడు ఈ విషయం తెలుసుకున్న తన తోటి పదవ తరగతి మిత్రులు అందరూ కలిసి మరొకసారి తన బాల్య మిత్రుని హైదరాబాదులోని ఓ ఓవైసీ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న తమ మిత్రుని కలిసి అతనికి పదవ తరగతి స్నేహితులు అందరూ కలిసి తమవంతుగా ఇరువై ఆరువేల రూపాయలు సాయం అందించారు. ఈ కార్యక్రమంలో తులసిరామ్ మల్లేష్ సంతోష్ బాలు రాజు శివలాల్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘట్కేసర్ నూతన ఎమ్మార్వోగా బి చంద్రశేఖర్



**ఘట్కేసర్ అక్టోబర్ 22 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ నూతన తాసిల్దారు గా బి చంద్రశేఖర్ బాధ్యతలు తీసుకున్నారు. ఇంతకుముందు కలెక్టర్ ఆఫీసులో డి సెక్షన్ సూపరింటెండెంట్ గా పని చేశారు.

## పరమేశ్వర్ రెడ్డి కి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ నాయకులు



**ఉప్పల్,అక్టోబర్ 23 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో హబ్సిగూడ నాయకులు గురువారం కలిసి ఘనంగా సత్కరించి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి హబ్సిగూడ సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని నాయకులను సూచించారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గన్నారం విజయ్ కుమార్ , డివిజన్ ప్రధాన-కార్యదర్శి, దేవాదాయ ధర్మాదాయశాఖ ధర్మేంద్ర నాయక్(ధర్మా) డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండురాజన్న , డివిజన్ మైనార్టీ నాయకులు జావీద్ లు పాల్గొన్నారు.

## శ్రీనగర్ కాలనీ 2/బి లైన్ ప్రజల విద్యుత్ సమస్యలను పరిష్కరించిన ఉప్పల్ డివిజన్ బిజెపి - డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణిందర్ ఆధ్వర్యంలో



**ఉప్పల్, అక్టోబర్ 23 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ శ్రీనగర్ కాలనీ 2/%దీ% లైన్ ప్రజల అభ్యర్ధన మేరకు ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణిందర్ ఆధ్వర్యంలో కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడే నెల రోజుల వ్యవధిలో పరిష్కరించారు. 20సంవత్సరాల నుండి అంధకారంలో నివసిస్తు 100మీటర్ల దూరం నుండి కరెంటు తీగలు లాకొని ఇబందిపడ్తున్న సమయంలో , విద్యుత్ దీపాలు లేక గల్లీ మొత్తం అంధకారంగా మారిన నేపథ్యంలో గల్లీ ప్రజలకు అండగా నిలుస్తూ, విద్యుత్ అధికారులతో మాట్లాడి ఒక్క నెల వ్యవధి లో విద్యుత్ స్థంబాలు , కేబుల్స్ , విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది. కాలనీవాసులు తమ సమస్యలను ఉప్పల్ డివిజన్ బిజెపి కార్యాలయానికి వచ్చి వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన ఉప్పల్ బిజెపి అధ్యక్షులు మార్నింగ్ ఫందర్ విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి మాటల పార్టీ కాదని , ప్రజల కోసం నిరంతరం పనిచేసే పార్టీ అని మరోసారి నిరూపించుకుందని అధ్యక్షులు మర్నేని ఫనీంద్ర అన్నారు . కాలనీ సమస్యను పరిష్కరించిన బిజెపి నాయకులకు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ , సీనియర్ నాయకులు శ్రీధర్ గుప్తా, కోశాధికారి దువ్వల రమేష్, కాలనీ వాసులు అరుణ, సుజాత, సరస్వతి, మహేష్, మల్లేష్, నవీన్, శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు బుధవారం మజీద్ బండలోని ఆయన నివాసంలో ఘనంగా అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయనను గజమాలతో సన్మానించారు. అనిల్ కుమార్ యాదవ్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఆయన జన్మదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆటో యూనియన్ సభ్యులకి యూనిఫామ్ లను అందజేశారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్ నాగేందర్ యాదవ్,పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.అనంతరం అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా విచ్చేసిన మహిళలకు పార్టీ కార్యకర్తలకు అభిమానులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## మార్కెట్ అభివృద్ధికి కృషి: కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి డివిజన్ లోని నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన అత్యవసర పనులను గుర్తిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మార్కెట్ అభివృద్ధి పనులను కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించినట్లు తెలిపారు. మార్కెట్‌ను మోడల్ మార్కెట్‌గా పునర్నిర్మించే దిశగా గొప్ప సంకల్పంతో తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ భాస్కర్, మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి చింతకింది రవీందర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ఖాజాపాషా, %యాఎణజ% ప్రెసిడెంట్ రవి యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, రషీద్, మహమ్మద్ అజీమ్, సురేష్ రాథోడ్, రాజు, మొయిన్, దాదు, దత్త రెడ్డి, షరీఫ్, లాల, చందు, మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని అన్ని రహదారులపై రవాణా చెక్ పోస్టులను వెంటనే ఎత్తివేయాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.



**నమస్తే హైదరాబాద్ :** తక్షణమే ఈ నిర్ణయాన్ని అమలు చేస్తున్నట్లు రవాణా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈరోజు అనగా బుధవారం సాయంత్రం 5 గంటలలోగా మూసివేతపై పూర్తి నివేదికను ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.సీఎం ఆదేశాలతో తక్షణమే చెక్‌పోస్టుల కార్యకలాపాలు నిలిపివేయాలని ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఆకస్మిక ఆదేశాలు జారీ చేశారు. చెక్ పోస్టుల వద్ద ఉన్న సిబ్బందిని వెంటనే వేరే బాధ్యతల్లో వినియోగించుకోవాలని ఉత్తర్వులు ఇచ్చారు. రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని, చెక్ పోస్టుల వద్ద బోర్డులు, బ్యారికేడ్లు, తొలగించాలని డీటీవోలకు సూచించారు. చెక్కుపోస్టుల వద్ద ఉన్న రికార్డులు, పరికరాలు, ఫర్నిచర్‌ను డీటీవో కార్యాలయాలకు తరలించాలని ఆదేశించారు. అన్ని ఆర్థిక, పరిపాలనా రికార్డులను సరిచూసి భద్రపరచాలని ఆదేశించారు.

# ఎస్ ఆర్ శంకరన్ పేదల పక్షపాతి



**నమస్తే హైదరాబాద్ :** తన జీవితం మొత్తం దళిత గిరిజన అట్టడుగు వర్గాల సముద్ధరణకుహొ పాటు పడ్డారని డివిజన్‌హొ స్వేరో అధ్యక్షులు కిషోర్ అన్నారు. గురుకుల పాఠశాల సిద్ధాంతకర్త ఎస్ఆర్ శంకరన్ జయంతి వేడుకలను స్వేరోస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో బుధవారం తహసిల్దార్ కార్యాలయం ముందుహొ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్వేరోస్ నాయకులు మాట్లాడుతూ... ఎస్ ఆర్ శంకరన్ జయంతి రోజు స్వేరోస్ నెట్వర్క్ స్థాపించడం జరిగిందని, పేర్కొన్నారు.హొ శంకరన్ ఆశలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకుపోవాలన్నారు. ఎస్సార్ శంకరన్, ఒక బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిహొ పేద బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో పోరాటం చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. శంకరన్ బడుగు బలహీన వర్గాలకు చేసిన కార్యక్రమాలను చూసి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శంకరన్ జన్మదిన పురస్కరించుకొని అక్షరం ఆర్థికం ఆయుధము అనే నినాదంతో స్వేరోస్ నెట్వర్క్ ను స్థాపించి ఎంతోమందిని ఉన్నత పౌరులుగా స్వేరోస్ నెట్వర్క్ ద్వారా తీర్చిదిద్దారని అన్నారు.. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వచ్చినహొ సీనియర్ నాయకులు దుబ్బ నాగేష్ , భీమయ్య , మరియు వెల్దండ మండల స్వేరోస్ నాయకులు జంగిలి నిరంజన్, వంగూరు స్వేరోస్ నాయకులు మల్లేశ్ ,స్వేరోస్ ఫౌండేషన్ నెంబర్ అశ్విన్ కుమార్ , డివిజన్ మాజీ అధ్యక్షులు ముత్యాల రమేష్, జిల్లెల మాజీ ఉప సర్పంచ్ గుమ్మకొండ రాజు, బి ఆర్ ఎస్ వి నాయకులు దారమోని గణేష్ , స్వేరోస్ నాయకులు, వార్తవత్ కృష్ణ,వట్టేపు గణేష్, బుడుమ పాండు,అల్లుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు

# సైబరాబాద్ పోలీసులు ఎస్సీ ఎస్సీ సైబరాబాద్ సిపిఓ వద్ద మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు

## 653 యూనిట్ల రక్త సేకరణ...

## సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి,






**నమస్తే హైదరాబాద్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారంలో భాగంగా, సైబరాబాద్ పోలీసులు, ఎస్సీ ఎస్సీ (సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్)తో కలిసి, అక్టోబర్ 22, 2025న సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్స్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. "రక్తదానం చేయండి, ప్రాణాలను కాపాడండి" అనే థీమ్‌తో జరిగిన ఈ కార్యక్రమాన్ని హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్, మెడికవర్ హాస్పిటల్స్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించారు.సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి, ఐపిఎస్, రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు మరియు రక్తదానం చేశారు. మేడ్చల్ డిసిపి ఎన్ కోటి రెడ్డి, ఐపీఎస్ ., మరియు ఇతరులు రక్తదానం చేయడం ద్వారా డ్రైవ్‌లో పాల్గొన్నారు. సీపీ మొహంతి రక్తదానం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు, ముఖ్యంగా తలసేమియా, రక్త క్యాన్సర్, హిమోఫిలియా వంటి పరిస్థితులతో బాధపడుతున్న రోగులకు మరియు ప్రమాద బాధితులకు. ఈ గొప్ప కార్యక్రమానికి మద్దతు ఇచ్చినందుకు పాల్గొన్న వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం 653 యూనిట్ల రక్తాన్ని సేకరించి, దాతలందరికీ ప్రశంసా పత్రాలు అందించారు.ఈ శిబిరంలో మేడ్చల్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి, ఐపీఎస్., ఎస్బీ డీసీపీ సాయిశ్రీ, డబ్ల్యూ అండ్ సీఎస్‌డబ్ల్యూ డీసీపీ సృజన కర్ణం, సీఏఆర్ హెచ్‌క్యూటీఆర్ డీసీపీ సంజీవ్, సీఏఆర్ హెచ్‌క్యూటీఆర్ ఏడీసీపీ షమీర్, సీఏఆర్ హెచ్‌క్యూటీఆర్ సీఎస్‌డబ్ల్యూ ఏడీసీపీ హనుమంతరావు, సీఎస్‌డబ్ల్యూ ఏడీసీపీ హనుమంతరావు, సీఎస్‌డబ్ల్యూ ఏడీసీపీ హనుమంత్ రావు, సీఏఆర్ సీహెచ్‌టీసీ ఇన్‌స్పెక్ట్, సీఏఆర్ సీఎస్‌వోలు, సీఏఆర్ సీఎస్‌వోలు, సీఏఆర్ సీఎస్‌వోలు, సీఏఆర్ సీఎస్‌వోలు చురుకుగా పాల్గొన్నారు. ఎస్సైలు ఎస్సీ ఎస్సీ వాలంటీర్లు, వైద్యులు, మంత్రివర్గ సిబ్బంది మరియు పౌరులు. తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం.

## దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు.

## జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు.





**నమస్తే హైదరాబాద్ :** బుధవారం సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం ఎర్రవరం గ్రామంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఐ కే పీ సెంటర్ ను ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మన తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనలో "మాట తప్పని" "మడిమ తిప్పని " అనే నినాదంతో మన రాష్ట్రంలో రైతులు ఎప్పుడు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని వారి ముఖంలో ఎప్పుడూ ఆనందం చూడాలని మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలతో రైతులకు క్వింటాకు 500 రూపాయలు బోనస్ ప్రకటించి ఇస్తూ, ఇప్పుడు కూడా ఇవ్వాలని నిర్ణయించి, ఈ ఐకెపి సెంట్రల్ ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, తాలు, తేమ, అనే సాకులతో రైతులను ఇబ్బంది గురి చేయకుండా చూడాలని, వారిని ఎలాంటి ఇబ్బందులు గురి చేసిన ఐకెపి నిర్వహిస్తున్న అధికారులపై కఠిన చర్య తీసుకోన బడునని, మన ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి గ్రామములో రైతు కొనుగోలు కేంద్రమును ప్రారంభోత్సవం చేసుకుంటున్నామని, రైతులు పండించే ప్రతి గింజను ఐకెపి కేంద్రాల్లో విక్రయించాలని, ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూమాటి వర ప్రసాద్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనువాస్ రావు , వైస్ చైర్మన్ కొప్పుల సుభాష్ రెడ్డీ, మాజీ డి సి చైర్మన్ కోటిరెడ్డి, మండల వైస్ చైర్మన్ సీతారామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, లతీఫ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిభిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన.

# ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు. టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.





**నమస్తే హైదరాబాద్ :** బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా నకిరేకల్ నియోజకవర్గం, రామన్నపేట మండలం ముని పంపుల గ్రామంలో.ప్రముఖ ఎన్నారై దేవిరెడ్డి వీరేందర్ రెడ్డి వారు తండ్రి స్వర్గీయ దేవిరెడ్డి రామిరెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభోత్సవానికి
ముఖ్య అతిథులుగా.జిల్లా కలెక్టర్ హన్మంత రావు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం గార్లతో పాటు హాజరైన.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కంటి వైద్య శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ...
"సర్వేంద్రియానం నయనం ప్రధానం"
మనిషి సర్వేంద్రియాలలో కన్ను ప్రధానమైనది,చిన్న చిన్న కంటి సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ,చూపు కోల్పోతున్న వారు చాలా మంది ఉన్నారని,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత కంటి వైద్య సేవలు చాలా అవసరమని,పేద ప్రజల కళ్లలో వెలుగుని నింపుతాయని,దేవిరెడ్డి కుటుంబం దేవిరెడ్డి వీరేందర్ రెడ్డి తను పుట్టిన గ్రామం కోసం ఇంత గొప్ప కార్యక్రమాన్ని చేస్తున్నందుకు వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ అందరు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో..
స్వర్గీయ శ్రీ దేవిరెడ్డి రామిరెడ్డి సతీమణి దేవిరెడ్డి సావిత్రమ్మ వారి కుటుంబ సభ్యులు సీఎంఓఆఫీస్ స్పెషల్ సెక్యూరిటీ ఆఫీసర్ గుమ్మి చక్రవర్తి రెడ్డి ఎస్పీ మరియు జిల్లా వైద్య%ఽ%ఆరోగ్య శాఖాధికారి మనోహర్ ,శ్రీదేవి నేషనల్ ప్రెసిడెంట్ పటేల్ శేఖర్ రెడ్డి,శంకర నేత్రాలయ కోఆర్డినేటర్ బానుప్రకాష్ రెడ్డి లతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ మద్దతు ...

## బెస్ట్ అవైలబుల్ నిధులు విడుదల చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు ధన్యవాదాలు .



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ టి ఆర్ ఎస్ ఎం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి.జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి తెలంగాణ రికగ్నైసేడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నాయని, కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం పనిచేస్తామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి వెల్లడించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో బెస్ట్ అవైలబుల్ స్కీం స్కూల్స్ యజమానులు రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ పక్షాన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ ను కలిసి తమ మద్దతు ప్రకటించారు. రాష్ట్రంలో 237 బెస్ట్ అవైలబుల్ స్కీం పాఠశాలలు ఉండగా సుమారు 20వేల పైగా విద్యార్థులు ఈ పాఠశాలల్లో చదువుతున్నారని వెల్లడించారు. బెస్ట్ అవైలబుల్ స్కీం స్కూల్స్ యాజమాన్యాల విజ్ఞప్తి మేరకు బకాయిల్లో 25% వెంటనే విడుదల చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సహకరించిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ కు సంఘం పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు శివరాత్రి యాదగిరి తెలిపారు. మిగిలిన 75 శాతం నిధులను దశలవారీగా విడుదల చేసేందుకు డిప్యూటీ సీఎం అంగీకరించినందుకు బెస్ట్ అవైలబుల్ స్కీమ్ స్కూల్స్ యాజమాన్యాల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అన్నారు.కార్పొరేట్, ప్రభుత్వ పాఠశాలలకు మిన్నగా బెస్ట్ అవైలబుల్ స్కీం పాఠశాలల్లో ఫలితాలు సాధిస్తామని ఈ సందర్భంగా వారు ప్రకటించారు. మొదటి తరం పేద విద్యార్థులు ఈ స్కీం కింద ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్నారని వారిని ఉన్నతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. మా యాజమాన్యాలు, సిబ్బంది ప్రభుత్వం వెన్నంటి ఉంటామని, ప్రభుత్వానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సమావేశంలో ఆయనతోపాటు సంఘం గౌరవ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కొబ్బరికాయల ధరలకు రెక్కలు కార్తీకమాసం కావడంతో డిమాండ్



పూజల్లో వినియోగించే ప్రధానమైన కొబ్బరికాయల ధరలకు రెక్కలొచ్చాయి. అత్యంత ప్రీతికరమైన కార్తీకమాసంలో నిత్యం ఆరాధనలు, పూజలు కొనసాగుతాయి. ఆలయాలు, క్షేత్రాలను భక్తులు విరివిగా దర్శించుకుంటారు. ఈ సమయంలో కొబ్బరికాయలకు డిమాండ్ మరింతగా ఉంటుంది. అయితే కొద్దికాలంగా వాటి ధరలు పెరిగిపోయాయి. గతంలో రూ.20లు పలికే కొబ్బరికాయ ధర ప్రస్తుతం రూ.35 నుంచి రూ.45 వరకు పలుకుతోంది.కార్తీకమాసంలో వేకువజామునే దేవతారాధన ప్రధానంగా ఉంటుంది. ఇంట్లో పూజలతో పాటు భక్తులు తరుచూ ఆలయాలను సందర్శిస్తుంటారు. ఆలయాలు, క్షేత్రాల్లో సైతం ఈ మాసాంతం ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగుతుంటాయి. పూజల్లో ప్రధానంగా వినియోగించే కొబ్బరికాయల ధరలు రెండు నెలలుగా పెరుగుతూనే ఉన్నాయి. దీంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొబ్బరికాయలను పత్రం, పుష్పం, ఫలం తోయంగా భావిస్తుంటారు. దీంతో ఈ మాసంలో మంచి డిమాండ్ ఉంటుంది.

పూజలకు ప్రత్యేక మాసం కార్తీకమాసం పూజలకు, దైవరాధనలకు ప్రత్యేకం. శివుడికి ఇష్టమైన మాసాల్లో కార్తీక మాసం ఒకటి. దీంతో ఈ మాసంలో ఉపవాసాలతో పాటు పూజలు చేస్తుంటారు. అదేవిధంగా అయ్యప్ప, ఆంజనేయస్వామి, శివభక్తుల మాలాధారణ చేస్తుంటారు. మండలం పాటు(40 రోజులు) చేపట్టే దీక్షను ఈ మాసంలోనే చాలామంది ప్రారంభిస్తారు. దీంతో ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక వాతావరణం కనిపిస్తుంటుంది. డిసెంబరులో శబరిమలలో జరిగే ప్రత్యేక పూజలకు హాజరయ్యే భక్తులు ఈ మాసంలోనే మాలధారణ చేస్తుంటారు. దీంతో ఆలయాలు భక్తులతో కిక్కిరిస్తుంటాయి. పెరిగిన డిమాండ్.. తగ్గిన దిగుబడి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు కొబ్బరికాయలు ఆంధ్రప్రదేశ, కేరళ, తమిళనాడు రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతుంటాయి. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలానికి గతంలో వారానికి రెండు లారీల కొబ్బరికాయలు సరఫరా అవుతుండేవి. ప్రస్తుతం వారానికి ఒక లారీని మాత్రమే సరఫరా చేస్తున్నారని స్థానిక వ్యాపారులు తెలుపుతున్నారు. అయితే కొద్దికాలంగా పంట దిగుబడి లేకపోవడం, ప్రస్తుతం మార్కెట్‌లో డిమాండ్ ఉండటంతో కొబ్బరికాయల ధరలకు డిమాండ్ పెరిగింది. సరఫరా అయిన కొబ్బరికాయలు కూడా చిన్నవిగా ఉంటున్నాయని, కేవలం ఐదు రోజుల వరకు మాత్రమే నిల్వ ఉంటున్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. గతంలో రూ.20లు పలికిన కొబ్బరికాయ ప్రస్తుతం రూ.35 నుంచి రూ.45 వరకు విక్రయిస్తున్నారు. ఇదిలా ఉండగా వ్యాపారులు సిండికేట్ కావడమే కారణమని పలువురు ఆరోపిస్తున్నారు.

# ఆర్టీఏ చెక్ పోస్టుల స్థానంలో ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ విధానం.




**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీఏ చెక్ పోస్టులన్నీ ఎత్తివేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. సాయంత్రం 5 గంటలలోపు ఆర్టీఏ చెక్ పోస్టులను తొలగించాలని రవాణా శాఖ కమిషనర్ బుధవారం (అక్టోబర్ 22న ) ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో తెలంగాణలో ఆర్టీఏ చెక్ పోస్టులన్నీ తొలగించనున్నారు అధికారులు.

ఏఎన్ పీఆర్ విధానం

చెక్ పోస్టులను ఎత్తివేసిన ప్రభుత్వం వాటి స్థానంలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నైజేషన్ (ఏఎన్‌పీఆర్) అనే అడ్వాన్స్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురానుంది. ఈ అడ్వాన్స్?డ్ కెమెరా సిస్టమ్ హైదరాబాద్ లోని ఖైరతాబాద్ లో ఉన్న ప్రధాన రవాణా శాఖ ఆఫీస్?కు అనుసంధానమై ఉంటుంది. దీంతో రవాణా శాఖలో పారదర్శకత స్పష్టంగా కనిపించనున్నది. అయితే, ప్రస్తుతం డ్యూటీ చేస్తున్న సిబ్బందికి కొత్త బాధ్యతలు అప్పగించనున్నారు.

ఏ వెహికల్ అయినా కెమెరా కండ్లుగప్పి ఇతర మార్గాల ద్వారా రాష్ట్రంలోకి వస్తే.. వాటిని జాతీయ రహదారులపై అడ్డుకొని చర్యలు తీసుకునేందుకు వీలుగా మొబైల్ స్క్వాడ్ లను కూడా రంగంలోకి దింపనున్నారు. ఈ వ్యవస్థపై ముందుగా గూడ్స్ ట్రాన్స్?పోర్ట్ చేసే వాహన యజమానుల అసోషియేషన్ కు ఆర్టీఏ అధికారులు అవగాహన కల్పించనున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే ప్యాసింజర్ వెహికల్స్?తో పాటు సరకు రవాణా వాహనాల పర్మిట్లు, మిగిలిన అనుమతులన్నీ ముందే ఆన్ లైన్ లో పొందేలా రాష్ట్ర రవాణా శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి అనుమతుల్లేకుండా లేదా నిబంధనలు ఉల్లంఘించి రాష్ట్రంలోకి ప్రవేశిస్తే వెంటనే గుర్తించి చర్యలు తీసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

ఇప్పటి వరకు 15 చెక్ పోస్టుల అంతరాష్ట్ర చెక్ పోస్టుల దగ్గర విధుల్లో ఉన్న సుమారు 70 మంది ఎంవీఐలు, ఏఎంవీఐలు, ఇతర సిబ్బందిని ప్రస్తుతం రవాణా శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియమించనున్నారు. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చిన తర్వాత జాతీయ రహదారులపై రవాణా సమస్యలు లేకుండా, సాఫీగా ప్రయాణం జరిగేందుకు వీలుగా చెక్ పోస్టులను ఎత్తేయాలని గతంలోనే కేంద్రం ఆయా రాష్ట్రాలను ఆదేశించింది.

# ధాన్యం సేకరణకు కార్యాచరణ ప్రారంభమవుతున్న కొనుగోలు కేంద్రాలు

**నమస్తే హైదరాబాద్ :** వానాకాలంలో పండిన ధాన్యం సేకరణకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ సీజన్‌లో సుమారు ఆరు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని, దానిలో మూడు లక్షల టన్నుల మేరకు కొనుగోలు కేంద్రాలకు రైతులు విక్రయిస్తారని అంచనా వేస్తున్నారు. వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ తయారు చేసిన కార్యాచరణను పకడ్బందీగా అమలులో పెట్టి ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలని భావిస్తున్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 72 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లాలో ఈ వానాకాలం వ్యవసాయశాఖ సమాచారం మేరకు 2,76,879 ఎకరాల్లో వరి సాగు జరిగింది. దీనిలో 1,53,787 ఎకరాల్లో దొడ్డు రకాలు, 1,23,092 ఎకరాల్లో సన్న రకాలను రైతులు సాగు చేశారు. సన్న రకాల్లో ఎకరాకు 20.23 క్వింటాళ్లు, దొడ్డురకం ఎకరాకు 22.37 క్వింటాళ్ల చొప్పున దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అంచనా వేసింది. ఈ మేరకు 2,60,938 మెట్రిక్ టన్నుల సన్న రకాలు, 3,36,991 మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం దిగుబడిగా వస్తుందని భావిస్తున్నారు. జిల్లాలో దిగుబడిగా వచ్చిన 5,97,929 మెట్రిక్ టన్నుల ధాన్యంలో విత్తన పంట, రైతులు విత్తనాలుగా ఉపయోగించుకోవడానికి మినహాయించుకొనే ధాన్యం 94,493 మెట్రిక్ టన్నులు ఉంటుంది. రైతులు ఆహారం కోసం వినియోగించుకునే ధాన్యంతోపాటు ప్రైవేట్ మిల్లర్లు కొనుగోలు చేసే ధాన్యం రెండు లక్షల మెట్రిక్ టన్నుల మేరకు ఉంటుందని భావిస్తున్నారు. సివిల్ సప్లయిస్ శాఖ అంచనాల మేరకు 3,01,880 మెట్రిక్ టన్నుల కొనుగోలు కేంద్రాలకు వస్తుంది. కొనుగోలు కేంద్రాలకు 1,68,025 మెట్రిక్ టన్నుల దొడ్డురకం, 1,33,855 మెట్రిక్ టన్నుల సన్నరకాల వస్తుందని భావిస్తున్నారు.

జిల్లాలో 325 కొనుగోలు కేంద్రాలు

ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లావ్యాప్తంగా 325 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 184, ఐకేపీ ద్వారా 161 , డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 36, హాకా ఆధ్వర్యంలో నాలుగు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసేందుకు జిల్లాలో 79 బాయిల్డ్ మిల్లులు, 48 రా రైస్‌మిల్లులు ఉన్నాయి. ఈ మిల్లుల మిల్లింగ్ సామర్థ్యం 5,92,000 మెట్రిక్ టన్నులు, జిల్లాలో పండిన మొత్తం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినా మిల్లింగ్ చేసే సామర్థ్యం జిల్లా రైస్ మిల్లర్లకు ఉంది.

కొనుగోలు కేంద్రాల్లో సామగ్రిజిల్లాలో 325 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వీటిలో ధాన్యంపై కప్పేందుకు 10,522 టార్పాలిన్లు అవసరమని గుర్తించారు. 187 ఆటోమెటిక్ ప్యాడీ క్లీనర్లు, తేమ శాతం కొలిచే యంత్రాలు, 360 ధాన్యం కొలిచే యంత్రాలు, 769 ఎలక్ట్రానిక్ బరువు తూచే మిషన్లు, 360 ఫీల్డ్ రిమూవర్స్,




ధాన్యం ఆరబెట్టే యంత్రాలు రెండు, వీటిలో 3,574 టార్పాలిన్లు, 171 ఆటోమెటిక్ ప్యాడీ క్లీనర్లు, 360 ఫీల్డ్ బ్యాలెన్సులను తెప్పించాల్సి ఉన్నది.సన్న రకాలకు బోనస్ ప్రభుత్వం గత రబీ సీజన్ నుంచి సన్న రకాలకు క్వింటాల్‌కు 500 రూపాయల చొప్పున బోనస్ చెల్లించాలని నిర్ణయించింది. ఈసారి 1,33,855 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేశారు. క్వింటాల్‌కు 500 చొప్పున మెట్రిక్ టన్నుకు ఐదు వేల రూపాయల 66.92 కోట్ల రూపాయలు రైతులకు బోనస్‌గా లభించనున్నాయి. ధాన్యం కొనుగోలు చేసిన 72 గంటల్లోగానే ధాన్యం డబ్బుతోపాటు బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తామని వ్యవసాయశాఖ మంత్రి ప్రకటించారు.రబీ బోనస్ ఏది? రబీ సీజన్‌లో జిల్లాలో 32,694 మెట్రిక్ టన్నుల సన్న వరి ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలు విక్రయించారు. దీనికి 500 రూపాయల చొప్పున 16.35 కోట్ల రూపాయల బోనస్ రావాల్సి ఉంది. ఐదు నెలలు గడినాఆ ఆ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ కాలేదు. ఈ ధాన్యానికి సంబంధించిన డబ్బు 15 రోజుల్లోగానే రైతుల ఖాతాల్లో జమ అయినా, బోనస్ సొమ్ము ఎప్పుడు వచ్చేది వ్యవసాయశాఖ కాని, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ కానీ రైతులకు చెప్పలేకపోతున్నాయి. రబీ సీజన్ బోనస్ చెల్లింపు విషయంలో ప్రభుత్వం నుంచి వచ్చే సమాచారం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. ఈ సీజన్ బోనస్ 72 గంటల్లో జమ చేస్తామని మంత్రి ప్రకటన వచ్చింది. రబీ బోనస్ గురించి ఇప్పటికీ ఎలాంటి స్పష్టత లేకుండా పోయింది.

# స్పందించని అధికారులపై చర్యలు తప్పవు

**నమస్తే హైదరాబాద్ :** సమస్యలపై తమ కార్యాల యాలకు వచ్చే ప్రజలను పట్టించుకోని అధికారులపై చర్యలు తప్పవని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. జిల్లా న లుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలపై కార్యాలయాలకు వెళు తుంటే కొందరు అధికారులు పట్టించుకో కుండా పదేపదే తిప్పుతున్నారని ప్రజలు మంత్రి వద్ద మొ రపెట్టుకున్నారు. దీనిపై ఆయన స్పందిస్తూ.. ప్రజా సమస్యలు పట్టించుకోని అధికారులపై చర్యలు తీ సుకోవాలని టెక్కలి ఆర్‌డీవో కృష్ణమూర్తికి సూచిం చారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిం చాలని, నూతన పింఛన్లు, గృహాలు మంజూరు చేయాలని పెద్ద ఎత్తున మంత్రికి వినతులు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బగాది శేషగిరి, పీఏసీఎస్ అధ్యక్షురాలు వెలమల విజయలక్ష్మి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్ర సాద్, టీడీపీ నేతలు నంబాళ శ్రీనివాస్, వెలమల కామేశ్వరరావు, పినకాన అజయ్ కుమార్, బోయిన సత్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.భూముల పరిరక్షణకు చర్యలుటెక్కలి, ప్రభుత్వ భూముల పరిరక్షణకు చొరవ చూపాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. బుధవారం సబ్‌కలెక్టర్ కార్యాలయం లో ఆర్డీవో ఎం.కృష్ణమూర్తితో పాటు టెక్కలి, కోట బొమ్మాళి, సంతబొమ్మాళి తహసీల్దార్లు సత్యం, అప్పలరాజు, శ్రీనివాసరావులతో సమావేశమై మం డలాల వారీగా ప్రభుత్వ భూముల వివరాలు ఆరా తీశారు. చింతలగార, జగతిమెట్ట, అంజనాపురం, చేరివీధి లేఅవుట్లలో ఎన్ని స్థలాలు ఖాళీగా ఉన్నాయి? ఎంతమందికి పట్టాలు ఇచ్చారనే వివరాలు ఆరాతీశారు. జగతిమెట్ట లేఅవుట్‌లో 389 పట్టాలకు గాను 416 ప్లాట్లు ఉండగా... అందులో 18 ప్లాట్లు తొలగించామని తహసీల్దార్ తెలిపారు. కోటబొమ్మాళి మండలంలో 43 లేఅవుట్లలో 400 ప్లాట్లు ఖాళీగా ఉన్నాయని.. అర్హులైన వారి నుంచి అర్జీలు తీసుకొని వాటిని పంపిణీ చేయొచ్చని చె ప్పారు. సంతబొమ్మాళి మండలంలో రైతు సమస్య లపై వివరాలు సేకరించారు. అనంతరం సబ్‌క లెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరాన్ని మం త్రి



పరిశీలించారు. బగాది శేషగిరిరావు, జనసేన ఇన్‌చార్జి కణితి కిరణ్‌కుమార్, మామిడి రాము, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.రూ.5 కోట్లతో మల్లన్న ఆలయం అభివృద్ధి టెక్కలి రూరల్, అక్టోబరు 22 ఎం డల మల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరు చేస్తామని మంత్రి అచ్చెన్నాయు డు తెలిపారు. బుధవారం రావివలస ఎండల మల్ల న్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించా రు. కార్తీక మాసం ప్రారంభం కావడంతో భక్తలకు ఎటువంటి ఇబ్బందిలేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోలీసులు, దేవదాయ శాఖ అధికారులు సమన్వయంతో పనులు చేయా లన్నారు. కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, డీఎస్పీ లక్షణరావు, ఈవో గు రునాథరావు, తహసీల్దార్ బి.సత్యం, ఎరిపీడీవో రేణుక, టీడీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

# పది' విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

**నమస్తే హైదరాబాద్ :** పదో తరగతి విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణ ప్రణాళిక మేరకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను కచ్చితంగా నిర్వహించేలా ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని డీఈవో వెంకటలక్ష్మమ్మ ఆదేశించారు. స్థానిక సుబ్బమ్మదేవి మునిసిపల్ హైస్కూలులో ఏలూరు డివిజన్‌లోని 11 మండలాల ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలతో బుధవా రం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పది పరీక్షల్లో ఉత్తీర్ణత పెరిగేలా నాణ్యతతోకూడిన బోధన జరిగేలా చూడాలని కోరారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు టీచర్లు వ్యక్తిగత శ్రద్ధతో బోధించాలని సూచించారు. డిసెంబరులో టీచర్లందరూ ఒకేసారి సీఎల్స్ ఉపయోగించుకునేందుకు అనుమతించబోమని, ఆ మేరకు క్యాజువల్ లీవులను పెట్టుకునేందుకు మార్గదర్శకాలను పాటించేలా హెచ్‌ఎంలు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల రోజువారీ హాజ రుపై సమీక్షించారు. విద్యార్థి సమగ్ర విద్యా సమాచారాన్ని అందజే సేందుకు ఉద్దేశించిన అపార్ ఐడీల నమోదు త్వరితగతిన పూర్తిచే యాలన్నారు. అన్ని పాఠశాలల్లో నవంబరు 26న రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాలలవారీగా ఉ పాధ్యాయుల శాం క్షన్డ్ పోస్టులు, వర్కింగ్, వెకెన్సీల వివరాలను సేకరించారు. డీవైఈవో రవీంద్రభారతి, సమగ్రశిక్ష జిల్లా ఏపీసీ పంకజ్‌కుమార్, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ ఆశ, అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటప్పయ్య, రవీంద్ర, సమగ్రశిక్ష ఏఎంవో రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## స్వేరోస్ డే సందర్భంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం





**నమస్తే హైదరాబాద్ :** అక్టోబర్ 22 న గురుకులాల రూపకర్త కీర్తిశేషులు ఎస్సార్ శంకరన్ జన్మదిన సందర్భంగా స్వేరోస్ ఈ దినాన్ని స్వేరోస్ డే గా జరుపుకుంటారు. ఈ సందర్భంగా సుప్రీం స్వేరో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాలతో చీఫ్ కన్వీనర్ బల్గూరి దుర్గయ్య సూచనతో కాపుగల్లు గ్రామంలో రోడ్ల వెంట పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి రోడ్లను శుభ్రం చేసే క్లీన్ అండ్ గ్రీన్ ను చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న స్వేరోస్ రాష్ట్ర నాయకులు చెరుకుపల్లి కిరణ్ మాట్లాడుతూ, 2012 అక్టోబర్ 22న ఏర్పడిన స్వేరోస్ నెట్వర్క్ తెలుగు రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాలలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందని, అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం, ఆత్మగౌరవం, అనే నినాదంతో పనిచేస్తుందని తెలిపారు. అలాగే గురుకులాలను ఏర్పాటు చేయడం ద్వారా పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు చక్కటి వసతితోపాటు నాణ్యమైన విద్య భోజనం అందించడానికి కారణమైన ఎస్ఆర్ శంకరన్ కి స్వేరోస్ నాయకులు ఈ సందర్భంగా నివాళులు అర్పించారు.

## స్వంతంత్ర సమరయోధుడు అష్ఫాకుల్లా ఖాన్ జయంతి వేడుకలు.




**నమస్తే హైదరాబాద్ :** కోదాడ పట్టణంలోని ఉర్దూఘర్ షాది ఖానా లో స్వంతంత్ర సమరయోధుడు అష్ఫాకుల్లా ఖాన్ జయంతి వేడుకలు పట్టణ ఉపాధ్యక్షులు అలీ భాయ్, జహీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కోదాడ నియోజకవర్గ ముస్లిం మైనార్టీ డివిజన్ అధ్యక్షులు ఎస్కే భాజన్, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఎస్దాని, మాజీ కౌన్సిలర్లు కాజా, ముస్లిం మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బాబా మండల అధ్యక్షుడు ఖలీల్, షఫీ, కిసాన్ సెల్ అధ్యక్షులు ముస్తఫా, మైనారిటీ ఉపాధ్యక్షులు కాసిం భాయ్, ఎంఐఎం పార్టీ నాయకులు రఫీ, దాదావలి, మాజీ గ్రంథాలయ చైర్మన్ రహీం, మాజీ కో ఆప్షన్ బాగ్దాద్, తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా పేలుడు ఘటనలో బాధితులకు రూ.కోటి 50 లక్షల చెక్కు అందజేత

**నమస్తే హైదరాబాద్ :**డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం వెదురుపాకలో శ్రీలక్ష్మీగణపతి గ్రాండ్ ఫైర్‌వర్క్సులో ఈ నెల 8న జరిగిన బాణసంచా పేలుడు ఘటనలో మరణించిన బాధిత కుటుంబాలకు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ చేతులమీదుగా రూ.కోటి 50లక్షల చెక్కును కోనసీమ సహాయ కార్మిక కమిషనర్‌కు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ సంఘటనలో పది మంది మృత్యువాత పడ్డారు. పేలుడు వల్ల మరణించిన వారికుటుంబాలకు ఆర్థిక సాయం అందించాలని కలెక్టర్ మహేష్‌కుమార్ ఏపీ కార్మికశాఖ సంక్షేమ మండలి కమిషనర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కార్మికశాఖ కమిషనర్ రూ.కోటి 50లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ పేరున అందజేశారు. ఏపీ దుకాణాలు, సంస్థల చట్టం కింద నమోదైన సంస్థల్లో పనిచేసే కార్మికులకు కార్మిక సంక్షేమ మండలినందు రూ.100 వంతున వెల్ఫేర్ ఫండ్ చెల్లించడం జరుగుతుంది. యజమాని వాటా రూ.70, కార్మికుని వాటా రూ.30 చొప్పున చెల్లిస్తారు. దీని ద్వారా సంక్షేమ పథకాలు అందించేవారు. అయితే ఈ పథకాల ను తాత్కాలికంగా నిలుపుదల చేసినప్ప టికీ కోనసీమ కలెక్టర్ చొరవతో రాయవరం ఘటన బాధితులకు రూ.కోటి 50లక్షలు మంజూరు చేయడం జరిగిందని జిల్లా సహాయ కార్మిక కమిషనర్ పేర్కొన్నారు.



# సీఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

- నియోజకవర్గ అభివృద్ధిపై సుదీర్ఘ చర్చ
- మిగిలిన నల్ల బర్లీ కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని వినతి
- నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కృషి పట్ల ఎమ్మెల్యేకి అభినందనలు
- సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు
- పరిష్కారానికి ఎమ్మెల్యే ఏలూరికి హామీ
- రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే ఏలూరి



**నమస్తే హైదరాబాద్ :** అమరావతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బేటీ అయ్యారు. ఈ సందర్భంగా పర్చూరు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలో ప్రజలు,రైతుల అవసరాలకు అనుగుణంగా ముందు చూపుతో అభివృద్ధి పనులు చేస్తున్న తీరు పట్ల సీఎం చంద్రబాబు ఎమ్మెల్యే ఏలూరికి అభినందనలు తెలిపారు. ప్రజల అవసరాలు, స్థానిక సమస్యలు, మౌలిక వసతుల అభివృద్ధి ప్రతిపాదనలను ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకువెళ్లారు.దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా బర్లీ పొగాకు రైతులను ఆదుకునే చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు.దేశ చరిత్రలో ఎక్కడ ఎన్నడూ లేని విధంగా కష్టాల్లో ఉన్న నల్లబర్లీ పొగాకు రైతులకు భరోసా కల్పిస్తూ, ప్రభుత్వం అండగా నిలిచిందని తెలిపారు.ఇంకా రైతుల వద్ద నిల్వ ఉన్న పొగాకు, ఆ మొత్తాన్ని కూడా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబునాయుడును కోరారు.చీరాల నుంచి మోటుపల్లి వరకు రహదారి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ రహదారి పూర్తయితే తీరప్రాంత పర్యాటకాభివృద్ధికి, మత్స్యకారుల రవాణాకు, వ్యాపారానికి ఊతమిస్తుందని తెలిపారు. మార్టూరు మండలంలోని కొలలపూడి, వలపర్ల, బొల్లాపల్లి గ్రామాలు, చిన్నగంజాం మండలంలోని కడవకుదురు, రాజు బంగారు పాలెం, ఇంకొల్లు మండలంలోని కొణికి గ్రామాల్లో 33 కెవి సబ్ స్టేషన్లు నిర్మించాలని అభ్యర్థించారు. విద్యుత్ సరఫరా సమస్యలు అధికంగా ఉన్న ఈ ప్రాంతాల్లో సబ్‌స్టేషన్లు ఏర్పడితే గ్రామీణ విద్యుత్ స్థిరత్వం పెరుగుతుందని ఆయన వివరించారు.ఇంకొల్లు, మార్టూరు, పర్చూరు మండల కేంద్రాల్లో ఆటో నగర్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సీఎం చంద్రబాబును కోరారు. యువత ఎక్కువగా చేతివృత్తులపై ఆధారపడి ఉన్నందున పరిశ్రమల అభివృద్ధికి ఇది తోడ్పడుతుందని తెలిపారు. అలాగే మార్టూరు యద్దనపూడి మండలాలను మార్టూరు సర్కిల్ పరిధిలోకి, ఇంకొల్లు చిన్నగంజాం మండలాలను ఇంకొల్లు సర్కిల్ పరిధిలోకి, పర్చూరు, కారంచేడు పోలీస్ స్టేషన్లను కలిపి పర్చూరు సర్కిల్ గా ఏర్పాటు చేయాలని సూచించారు.పర్చూరు నియోజకవర్గ పరిధిలో బకింగ్‌హామ్ కాలువను అంతర్గత జలమార్గంగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే రవాణా, పర్యాటకం, నీటిపారుదల రంగాలకు పెద్ద ఊతమవుతుందని తెలిపారు. మార్టూరు మండలం నాగరాజుపల్లిలోని ఏపీఐఐసీ పార్క్ సమీపంలో చెరువును అభివృద్ధి చేసి ఎంఎస్ఎంఈ పార్క్ కు అనుసంధానించాలని కోరారు. మార్టూరు మండల కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఆయన అభ్యర్థించారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని మూడు మండలాలు బాపట్ల రెవెన్యూ డివిజన్ పరిధిలో, మరో మూడు మండలాలు చీరాల రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్నందున పరిపాలనా ఇబ్బందులు తలెత్తుతున్నాయని వివరించారు.వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 11 పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించాలని ఎమ్మెల్యే ఏలూరి సీఎంను కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి కోసం కమ్యూనిటీ హాల్స్, అంబేద్కర్ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించారు. ఆరు మండల కేంద్రాల్లో అంబేద్కర్ భవనాలు నిర్మిస్తే సామాజిక సమతా వేదికలుగా అవి ఉపయోగపడతాయని అన్నారు. పర్చూరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు గుంటూరు ఛానల్ పొడిగింపుకు 51 ఎకరాల భూసేకరణ నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రావెల్ రోడ్ల నిర్వహణ లేకపోవడంతో పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రావెల్ రోడ్ల మరమ్మత్తులకు తక్షణ నిధులు విడుదల చేయాలని కోరారు.నియోజకవర్గంలో సుమారు 5000 వేల ఎకరాల ఇనాం, ఎస్టేట్ ల్యాండ్స్ సమస్య అనేక దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉందని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సమస్య పరిష్కారానికి అడుగులు పడ్డాయని, సమస్యకు తక్షణ పరిష్కారం చూపించాలని ఎమ్మెల్యే అభ్యర్థించారు. పర్చూరు, మార్టూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను 100 పడకల ఆసుపత్రులుగా అప్‌గ్రేడ్ చేయాలని, మార్టూరు మండలంలోని వలపర్ల, చిన్నగంజాం మండలంలోని పెద్దగంజం, మోటుపల్లి గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. ముస్లిం మైనారిటీ వర్గాల కోసం షాదీ ఖానాలు, ఈద్గాలు, బరియల్ గ్రౌండ్స్ కు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. మార్టూరు మండల పరిధిలోని రాజుపాలెం డొంక నుంచి జయంతినగర్ చర్చి వరకు సుమారు 3 కిలోమీటర్ల రహదారి, మార్టూరు–కొణిదేన రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.పర్చూరు నియోజకవర్గం ప్రధానంగా వ్యవసాయ ఆధారితమైందని, వరద కాలువలు సరిగా లేకపోవడం వల్ల తుఫానులు, వర్షాకాలంలో పంటలు నీటమునుగుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. సుమారు 40 కిలోమీటర్ల డ్రైనేజ్ వ్యవస్థను ఆధునికరించి రైతాంగానికి రక్షణ కల్పించాలని ఆయన కోరారు.ఎమ్మెల్యే ఏలూరి సూచించిన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# త్వరలో మున్నూరుకాపుల సింహ గర్జన



**నమస్తే హైదరాబాద్ :** త్వరలో మున్నూరు కాపుల సింహగర్జన నిర్వహిస్తామని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య వెల్లడించారు. గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం మండల స్థాయి మున్నూరు కాపుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొండ దేవయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో మున్నూరు కాపు జనాభా లెక్క తేల్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. వివరాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లకు అందించి కుల గణన సర్వేలో మున్నూరు కాపుల సంఖ్య తక్కువగా ఉందని, అందుకే సభ్యత్వ నమోదు ద్వారా ప్రభుత్వాలకు వివరిస్తామన్నారు. మున్నూరు కాపులకు మంత్రి పదవి ఇవ్వాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రాల్లో సంఘ భవనాలను నిర్మించాలన్నారు. అందులో భాగంగానే పెద్ద ఎత్తున మున్నూరు కాపుల సింహగర్జన సభను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు మేకర్తి భిక్షపతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కల్లూరి చందన, నాయకులు ఎర్ర నర్సయ్య, గంట అశోక్, కిరణ్‌బాబు, బోయన్నగారి లింగం, వేశాల వెంకటి, హన్మండ్లు తదితరులు ఉన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ తనిఖీ



**నమస్తే హైదరాబాద్ :** వేములవాడ మండలం రుద్రవరం గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరు రిజిష్టర్ పరిశీలించి సిబ్బంది సమయపాలన పాటించాలని హెచ్చ రించారు. కేంద్ర ఆరోగ్య పథకాల అసంక్రమితవ్యాధులు టీబీ, ఎంసీహెచ్, 60 ఏళ్లుపైబడిన వృద్ధులకు అందించే ఆరోగ్య సేవల రికార్డులను పరిశీలించారు. అయోడైజ్డ్ ఉప్పు ఉపయోగించడం వల్ల థైరాయిడ్ సమస్యలు నివారించవచ్చని, మాతాశిశు సంరక్షణలో గర్భిణులను గుర్తించి రికార్డులలో నమోదు, గర్భిణులకు చెకప్ అందించాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు జరిగేట్లు ప్రోత్సహించాలని సూచించారు.

# టీచర్లకు కొత్త టె(స్ట్)ట్ సుప్రీం కోర్టు తీర్పుతో ఆందోళన




- ఉపాధ్యాయ అర్హత పరీక్షపై విస్తృత చర్చలు
- జిల్లాలో 9,800 మంది ఉపాధ్యాయులపై ప్రభావం

**నమస్తే హైదరాబాద్ :** ఇన్‌సర్వీసు టీచర్లు సైతం ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)లో ఉత్తీర్ణత సాధించాల్సిందేనంటూ సర్వోన్నత న్యాయస్థానం ఇటీవల తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో నిరుద్యోగులు, టీచర్లు ఇద్దరూ టెట్ రాసేందుకు వీలుగా త్వరలో నోటిఫికేషన్ జారీ చేయడానికి పాఠశాల విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. దీంతో 2010వ సంవత్సరానికి ముందు ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయుల్లో కలవరం మొదలైంది. టెట్ పరీక్షపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇంతవరకు అధికారిక ప్రకటనేదీ లేకపోయినా గతంలో జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి జారీ చేసిన నోటిఫికేషన్, తాజాగా సుప్రీం తీర్పు నేపథ్యంలో ప్రస్తుతం పనిచేస్తున్న టీచర్లు ఒకింత ఆందోళన చెందుతున్నారు.జిల్లాలో 14,300 మంది టీచర్లు..జిల్లాలో అన్ని యాజమాన్య పాఠశాలల్లో 14,300 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరిలో 9,800 మంది టెట్‌లో ఉత్తీర్ణత కావాల్సి ఉంది. టెట్‌కు ప్రిపేర్‌కావడం, ఉత్తీర్ణత సాధించడం మినహా ప్రత్యామ్నాయం లేదని వారు భావిస్తున్నారు. దశాబ్దాల బోధనానుభవం ఉన్న టీచర్లు మళ్లీ ఇప్పుడు అర్హత పరీక్ష (టెట్) ఏమిటని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. సుప్రీం తీర్పుపై అప్పీల్‌కు వెళ్లనున్నట్లు ప్రచారం జరుగుతోంది. 1998 డీఎస్సీ నుంచి 2006 డీఎస్సీ వరకు ఎంపికైన ఉపాధ్యాయులే ప్రస్తుతం జిల్లాలో అత్యధికంగా పనిచేస్తున్నారు. గిరిజన సంక్షేమశాఖ ఆద్వర్యంలో సుమారు 2,300 మంది ఉపాధ్యాయులు పనిచేస్తుండుగా జిల్లా పరిషత్ యాజమాన్య పాఠశాలల్లో సుమారు 12వేల మంది పనిచేస్తున్నారు. వీరిలో 2012 డీఎస్సీ నుంచి ఇటీవల నిర్వహించిన 2025 మోగా డీఎస్సీ వరకు ఎంపికై వివిధ పాఠశాలల్లో సుమారు 4,500 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. వీరు మినహా మిగతా 9,800 మంది టెట్ రాయాల్సి ఉంది. దీంతో ఉపాధ్యాయు వర్గాల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది.

అసలు ఏంటీ సమస్య...ఉపాధ్యాయ విద్యకు సంబంధించి డీఎడ్, బీఎడ్ అర్హతలున్నప్పటికీ, ఉద్యోగ నియామకాలకు అర్హత పరీక్ష టెట్‌లో ఉత్తీర్ణతను తప్పనిసరి చేస్తూ 2010 ఆగస్టులో ఎన్సీటీఈఆర్టీ నోటిఫికేషన్ జారీ చేసింది. దీనికనుగుణంగానే తదుపరి ఉపాధ్యాయ నియామకాలన్నింటికీ టెట్‌ను తప్పనిసరి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయి. ఆ ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ–2012 రిక్రూట్‌మెంట్ నుంచి టెట్ ఉత్తీర్ణతను తప్పనిసరి చేశారు. ఆ తర్వాత 2014, 2018 తాజాగా మోగా డీఎస్పీ –2025 నియామకాలన్నీ టెట్ ఉత్తీర్ణులతోనే జరిగినందున వీరి విషయంలో ఎటువంటి సమస్యలు తలెత్తే అవకాశం లేదు. ఈ క్రమంలో గతంలో అంటే 2010 కి ముందు ఉద్యోగంలో చేరిన టీచర్లు కూడా ఇప్పుడు టెట్‌రాసి అర్హత సాధించాల్సిందేనని ఇటీవల సుప్రీం కోర్టు తీర్పునివ్వడం, ఆమేరకు రెండేళ్లలోపే టెట్‌లో ఉత్తీర్ణత సాధించాలని నిబంధన విధించడం.. ఉపాధ్యాయుల్లో ఆందోళనకు కారణమైంది. సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ప్రకారం ఐదేళ్లకు పైబడి ఉద్యోగ కాలం ఉన్న టీచర్లంతా రెండేళ్ల వ్యవధిలో టెట్‌రాసి ఉత్తీర్ణులు కావాల్సిందే. అలా ఉత్తీర్ణత కాకపోతే ఉద్యోగంలో కొనసాగింపుపై టీచర్లలో డైలామా నెలకొంది.

ఒక వేళ టెట్ ఉత్తీర్ణత తప్పనిసరైతే..150 మార్కులకు రెండున్నర గంటల వ్యవధితో ఉండే ఈ పరీక్షలో అర్హత సాధించడానికి ఓసీ కేటగిరీ వారు 90మార్కులు (60శాతం) బీసీలు 75మార్కులు (50శాతం) ఎస్సీ/ఎస్టీ/ దివ్యాంగులు 60మార్కులు (40శాతం) సాధించాల్సి ఉంటుంది. ఎస్టీటీలైతే టెట్ పేపర్ –1 స్కూల్ అసిస్టెంట్లయితే పేపర్–2 రాయాలి. ఏ కేడర్ టీచర్లయినా 2030 సెప్టెంబరు 30 తేదీలోగా రిటైరయ్యేవారు మాత్రం టెట్ రాయనవసరంలేదని చెబుతున్నారు. కానీ ఈ వ్యవధిలో ఉద్యోగన్నతి పొందాలంటే మాత్రం టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి. ఆ ప్రకారం ఐదేళ్లకు మించి సర్వీస్ ఉన్న ఉపాధ్యాయులందరూ 2027 సెప్టెంబరు 30 లోగా టెట్ అర్హత సాధించాల్సిందేనని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. దీనిపై డీఈవో రవిబాబును వివరణ కోరగా.. 'ఇన్ సర్వీస్ టీచర్లు టెట్‌లో అర్హత సాధించాలన్న విషయంపై సామాజిక మాధ్యమాల ద్వారానే నాకు తెలిసింది. దీనిపై ప్రభుత్వం నుంచి ఎటువంటి అ?ధికారిక సమాచారం లేదు. ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేస్తే టెట్ నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేస్తాం.'అని తెలిపారు.

# 91.1 శాతం అర్జీలు పరిష్కారం




**నమస్తే హైదరాబాద్ :** జిల్లాలో పీజీఆర్ఎస్‌లో 13వే562 దరఖాస్తులు రాగా 91.1 శాతం వేర పరిష్కరించామని కలెక్టర్ కె.వెట్రిసెల్వి భూ పరిపాలన కమిషనర్(సీసీఎల్ఏ) జి.జయలక్ష్మికి వివరించారు. సచివాలయం నుంచి పీజీఆర్ఎస్, ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ, సుమోటో క్యాస్ట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్, జిల్లాల విభజనపై బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 12,530 దరఖాస్తులను పీజీఆర్ఎస్‌లో పరిష్కరించామని, ప్రజల సంతృప్తి స్థాయిని పెంచేలా చర్యలు తీసుకుంటున్నామ న్నారు. నిరుపేదలకు ఇళ్లపట్టాల పంపిణీలో భాగంగా జిల్లాలో 8,420 దరఖాస్తులు అందాయని, వాటిలో 2,341 మంది అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు.

పోలవరం పునరావాసాలకు 2,799 ఎకరాలుపోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పునరావాస కార్యక్ర మాలకు జిల్లాలో 2799.60 ఎకరాల భూమిని గుర్తిం చామని కలెక్టర్ వెట్రిసెల్వి జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్‌కు తెలిపారు. సచివాలయం నుంచి ఆయన పోలవరం ప్రాజెక్టు, పునరావాస కార్యక్రమాలపై బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పునరావాస ప్యాకేజీలో 1743 ఎకరాల భూమి భూసేకరణ దశలో ఉందన్నారు.ధాన్యం కొనుగోలులో ముందుండాలిఏలూరు సిటీ, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో ఏలూరు జిల్లా మొదటి స్థానంలో నిలిచేలా అధికారులు సమష్టిగా కృషి చేయాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వ ర్యంలో ధాన్యం కొనుగోలుపై సిబ్బందికి బుధవారం సాంకేతిక శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జేసీ అభిషేక్ గౌడ సూచనలు ఇచ్చారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, సాంకేతిక అంశాలను సిబ్బందికి వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది కంటె లక్ష మెట్రిక్ టన్నుల అదనంగా సేకరించడం లక్ష్యం అన్నారు.

# ల్యాండ్ కన్వర్షన్ లేకుండా చిననడిపల్లిలో వేసిన లే అవుట్



**నమస్తే హైదరాబాద్ :** వ్యవసాయ భూముల్లో లే అవుట్లు వేసే వారు భూ మార్పిడి చేయాల్సిన అవసరం లేదంటూ ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్‌తో రియల్టర్ల పంట పండింది. ఈ ఆర్డినెన్స్ జారీ అయిన తరువాత రియల్ ఎస్టేట్ వ్యాపారులు జోరు పెంచారు. విరివిగా భూ విక్రయాలు జరిపే పనిలో పడ్డారు. ప్లాట్లు వేసేందుకు పెద్ద ఎత్తున భూములను సేకరిస్తున్నారు. ఇదే సమయంలో ఇతర సంస్థల నుంచి తప్పనిసరిగా అనుమతులు పొందాలన్న నిబంధనను విస్మరిస్తున్నారు. అటువంటి వారిని గుర్తించడం అధికారులకు తలనొప్పిగా తయారైంది.రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలనుకున్న వారు ముందుగా భూములను వ్యవసాయేతర భూమిగా మార్పు చేయాలన్న నిబంధన గతంలో ఉండేది. ల్యాండ్ కన్వర్షన్ అయిన భూముల్లో మాత్రమే లే అవుట్లు వేయాల్సి ఉంది. కన్వర్షన్ అయిన తరువాత వీఎంఆర్డీఏ, డీటీసీపీ వంటి సంస్థల నుంచి ముఖ్యమైన అనుమతులు కూడా పొందాల్సి ఉంది. అయితే వీఎంఆర్డీఏ, డీటీసీపీ వంటి సంస్థల అనుమతులు తప్పనిసరి చేసిన క్రమంలో ల్యాండ్ కన్వెర్షన్ అవసరం ఏముందని భావించిన ప్రభుత్వం రద్దు చేస్తూ గత నెలలో ఆర్డినెన్స్ జారీ చేసింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల వ్యాపారుల పంట పండినట్టయ్యింది.గతంలో వ్యాపారులు లే అవుట్ వేసే భూములకు సంబంధించి ల్యాండ్ కన్వర్షన్ రుసుం మాత్రమే చెల్లించి మిగిలిన అనుమతులు లేకుండా ధైర్యంగా లే అవుట్లు వేసి విక్రయాలు సాగించేవారు. కొనుగోలుదారులకు ల్యాండ్ కన్వర్షన్ అయినట్టు సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులను మాత్రమే చూపించేవారు. కన్వర్షన్ అయితే చాలని, ఇతర అనుమతులు లేకపోయినా సమస్య కాదని కస్టమర్లకు నచ్చజెప్పేవారు. అయితే ల్యాండ్ కన్వర్షన్ కూడా రద్దు చేస్తూ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయడంతో ఇక తమకు ఆ ఖర్చు కూడా లేదని, ఇతర అనుమతుల గురించి కష్టమర్లు పెద్దగా పట్టించుకోరని వ్యాపారులు ఎగిరి గంతేస్తున్నారు. ఆర్డీవో కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి లక్షల రూపాయలు వెచ్చిస్తే ల్యాండ్ కన్వర్షన్‌కు అనుమతి వచ్చేదని, ఇకపై ఆ ఖర్చు లేకుండానే తాము వ్యాపారం చేసుకోవచ్చునని వ్యాపారులు భావిస్తున్నారు. ఇప్పటికే మారుమూల గ్రామాల్లోని వ్యవసాయ భూముల్లో లే అవుట్లు తయారవుతున్నాయి.

## మహిళలకు అండగా వన్‌స్టాప్ సెంటర్



**నమస్తే హైదరాబాద్ :** పార్వతీపురం/బెలగాం, వన్‌స్టాప్ సెంటర్ జిల్లా మహిళలకు అండగా ఉంటుందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. బుధవారం పార్వతీపురంలో వన్‌స్టాప్ సెంటర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ' రూ.60 లక్షల అంచనా వ్యయంతో భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉంది. మహిళలకు ఎటువంటి సమస్యలు ఉన్నా వన్‌స్టాప్ సెంటర్‌కు వచ్చి ఫిర్యాదు చేయొచ్చు. తక్షణమే చర్యలు తీసుకుంటాం. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలి. అదనపు మౌలిక వసతుల కోసం ప్రతి కేంద్రానికి రూ.లక్ష అందిస్తాం. డోలీ మోతలు లేని జిల్లాగా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.13 వందల కోట్లతో గిరిజన గ్రామాల్లో రహదారులు నిర్మించాం. డోలీ మోతలు లేని పరిస్థితి సాధించాలంటే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రూ.4 వేలు కోట్లు అవసరం. ప్రస్తుతం ప్రతి గ్రామానికీ అంబులెన్స్ వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం. దీనిలో భాగంగా జిల్లాలో రూ.40 కోట్లతో పనులు ప్రారంభించనున్నాం.' అని తెలిపారు. అంతకుముందు 'పోషణ మహ' కార్యక్రమానికి సంబంధించి ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ పథకాలు అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ.. ఐసీడీఎస్ శాఖ విశేష సేవలందిస్తోందన్నారు. పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర మాట్లాడుతూ.. మహిళ విద్యావంతురాలిగా ఉంటే ఆ కుటుంబం మొత్తం అన్ని రంగాల్లో ముందంజలో ఉంటుందన్నారు. ఏఎస్పీ అంకితా సురాన మాట్లాడుతూ.. వన్‌స్టాప్ సెంటర్‌పై మహిళలు అవగాహన పెంచుకుని పూర్తిస్థాయిలో వినియో గించుకోవాలని సూచించారు. అనంతరం గర్భిణులకు సీమంతం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సామగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ జాయింట్ డైరెక్టర్ చిన్మయదేవి, పీడీ టి.కనకదుర్గ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లాలో వైద్యులు చాలా అప్రమత్తంగా ఉండాలని. ఎక్కడైనా జ్వరాలు వస్తే అక్కడికక్కడే స్పందించాలని మంత్రి సంధ్యారాణి సూచించారు. వసతిగృహాల్లోని పిల్లలు అనారోగ్యంతో ఆసుపత్రులకు వెళ్లకముందే ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో సంబం?ధిత అధికారులతో సమీక్షించారు. 'ఇకపై వసతిగృహ విద్యార్థులకు వారంలో రెండు రోజుల పాటు పిల్లల వైద్య పరీక్షలు చేయాలి. జిల్లాలో ఉన్న 199 గురుకులాలకు ఏఎన్‌ఎంలను కేటాయించాం. వాటితో పాటు 750 ఆశ్రమ పాఠశాలలకు వారు వెళ్లి విద్యార్థులు పరీక్షించాలి. పీహెచ్‌సీ వైద్యులు కూడా తమ పరిధిలోని ప్రతి వసతిగృహాన్ని సందర్శించాలి. ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల మందులు ఉండాలి. సమ్మెలో పలువురు వైద్యులు ఉన్న నేపథ్యంలో సేవలకు ఎటువంటి ఆటంకం కలగకూడదు. వసతిగృహాల్లో పారిశుధ్యం మెరుగకు చర్యలు చేపట్టాలి. మరుగుదొడ్లు, గదులు, తాగునీటి వసతి అన్నీ పక్కాగా ఉండాలి. విద్యార్థులతో క్రీడలు, యోగా వంటివి నిర్వహించాలి. జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలి. పాడైన రహదారులపై ప్రత్యేక శ్రద్ధ వహించి పనులు పూర్తి చేయాలి.' అని మంత్రి తెలిపారు. కాగా పథకాల అమలులో జాతీయ స్థాయిలో పార్వతీపురం ఐటీడీఏకు గుర్తింపు రావడంపై ఇన్‌చార్జి పీవో యశ్వంత్‌కుమార్‌రెడ్డిని సత్కరించారు. స్థానిక గిరిజనుల సాయంతో జిల్లాలో జలపాతాలను అభివృద్ధి చేస్తున్నట్లు కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఆదికర్మయోగి కార్యక్రమాన్ని అమలు చేస్తూ గిరిజన మహిళలకు ఉపాధి కల్పిస్తున్నట్టు వివరించారు. పాఠశాలల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టామని, విద్యారులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని వెల్లడించారు. ఇదిలా ఉండగా.. విద్యార్థినుల మరణాలు అనంతరం సస్పెన్షన్‌కు గురైన కురపాం గురుకుల ఏఎన్‌ఎంతో పాటు ప్రధానోపాధ్యాయులను, వార్డెన్‌ను విధుల్లోకి తీసుకోవాలని మంత్రి సంధ్యారాణి సమీక్షా సమావేశంలో ఆదేశించినట్టు సమాచారం. ఇళ్ల దగ్గర బాలికలు మరణిస్తే ఉపాధ్యాయులను బాధ్యులు చేయడం సబబు కాదని, నెల రోజుల్లో వారిని విధుల్లోకి తీసుకోవాలని సూచించినట్లు తెలిసింది.

## గిరిపుత్రులకు దారి కష్టాలు!

### నిలిచిన ఆర్టీసీ బస్సు సేవలు

### మరమ్మతులు చేయించాలని వేడుకోలు



**నమస్తే హైదరాబాద్ :** సీతంపేట మన్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఏజెన్సీ రహదారులు ఛిద్రమయ్యాయి. దారి పొడవునా భారీ గుంతలు ఏర్పడడంతో మన్యం వాసులకు రహదారి కష్టాలు మొదలయ్యాయి. ఇప్పటికే ఉపాధి హామీ పథకం ద్వారా గిరిశిఖర గ్రామాలకు నిర్మిస్తున్న రహదారులు సైతం కుండపోత వర్షాలకు కొట్టుకుపోయాయి. ఏజెన్సీలో మారుమూల ప్రాంతాలకు అరకొరగా సేవలందిస్తున్న ఆర్టీసీ సైతం పాడైన రహదారుల్లో సర్వీసులను నిలిపివేసింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో గిరిజనులు ప్రైవేట్ వాహనాలపై ఆధా రపడి ప్రయాణాలు సాగిస్తున్నారు. మరోవైపు ఘాట్‌రోడ్లు సరిగా లేకపోవడంతో ఆటోలు తరుచూ ప్రమాదాలకు గురవుతున్నాయి. ఈ ఘటనల్లో పలువురు గిరిజనులు మృత్యువాత పడుతున్నారు. మరికొందరు క్షతగాత్రులై ఆసుపత్రి పాలవుతున్నారు. దెబ్బతిన్న రహదారులు ఇవీ.. ఏజెన్సీలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా పూతికవలస నుంచి తుంబలి, బొమ్మిక-కడగండి, కడగండి-గుడ్డిమీదగూడ వయా కోడిశ జంక్షన్, సామరెల్లి-అంటికొండ పెద్దగూడ రహదారులు ఛిద్రమయ్యాయి. కారెంకొత్తగూడ- వంబరెల్లి, రశూల్‌పేట- ఎగవదారబ, తొత్తడి -పొంజాడ, కొండాడ -పెద్దగూడ, ముత్యాలు సెంటర్-కోతాం, చిన్నబగ్గ సెంటర్-మోహనకాలనీకు వెళ్లే రహదారులు ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్నాయి.

## బాధిత కుటుంబానికి అండగా కూటమి ప్రభుత్వం...

### గుడ్లూరు ఘటన బాధిత కుటుంబానికి భూసహాయం - ఆర్థిక సాయం ప్రకటించిన సీఎం

### ముఖ్యమంత్రి గారి సత్వర స్పందన - బాధిత కుటుంబానికి 10 ఎకరాలు, 23 లక్షల సాయం

### ఫాస్ట్ ట్రాక్ కోర్టుతో నిందితులకు కఠిన శిక్ష - సీఎం ఆదేశాలు ఎమ్మెల్యే ఇంటూరి..

### సీఎం ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందజేత



మంత్రి నారాయణ , కలెక్టర్, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**నమస్తే హైదరాబాద్ :** గుడ్లూరులో జరిగిన సంఘటనలో బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించిన సహాయాన్ని నెల్లూరులోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పురపాలక శాఖ మంత్రిపి నారాయణ , నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా , కందుకూరు ఎమ్మెల్యే శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు బాధిత కుటుంబం అయిన తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు భార్యకు ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయాన్ని శుక్లవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

గుడ్లూరు మండలంలో ఇటీవల చోటుచేసుకున్న దుర్ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా స్పందించి ఈ ఘటనపై హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత , మున్సిపల్ శాఖ మంత్రి ,పి. నారాయణ , ఎమ్మెల్యే బి. శ్రీనివాస్ సభ్యులుగా ఉన్న కమిటీని ఏర్పాటు చేశారని, వారు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఈ ఘటనపై సమగ్ర నివేదికను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సమర్పించారని ఆయన తెలియజేశారు.ఆ నివేదిక ఆధారంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత మంత్రులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించి బాధిత కుటుంబానికి తగిన ఆర్థిక, భూసహాయాన్ని మంగళవారం ప్రకటించారని పేర్కొన్నారు.దీని ప్రకారం మృతుడు లక్ష్మీనాయుడు భార్య సుజాతకు ఇద్దరు చిన్నారులకు చెరో ?5 లక్షల చొప్పున మొత్తం ?15 లక్షల సాయం, అదనంగా ముగ్గురికీ కలిపి 6 ఎకరాల భూమి కేటాయించాలని ఆదేశించారు.మృతుడి సోదరుడు పవన్ నాయుడు వెన్నుపూస గాయాలతో మంచానికే పరిమితం కావడంతో ఆయనకు ?5 లక్షలు, 4 ఎకరాల భూమి, అలాగే వైద్య చికిత్స ఖర్చులకు ప్రత్యేక సాయం ప్రకటించారు.ఈ ఘటనలో గాయపడిన మరో యువకుడు భార్గవ నాయుడు గలకు?3 లక్షలు, హాస్పిటల్ ఖర్చుల భరించడానికి అదనపు సాయం ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ముఖ్యమంత్రి ఈ ఘటనపై తీవ్రంగా స్పందిస్తూ, నిందితుడు హరిచంద్ర ప్రసాద్‌పై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా తక్షణ విచారణ జరిపి కఠిన శిక్ష విధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారని తెలియజేశారు.సమాజంలో ఇలాంటి చెడు ఆలోచనలు ఉన్న వ్యక్తులు మానసికంగా మారాలని అందరం సోదరభావంతో జీవిస్తేనే సమాజానికి శాంతి, అభివృద్ధి సాధ్యమవుతున్నదని ముఖ్యమంత్రి సూచించారని పేర్కొన్నారు.ఈ దుర్ఘటనలో జరిగిన నష్టాన్ని ఎవరూ పూడ్చలేకపోయినా, ముఖ్యమంత్రి పెద్ద మనసుతో బాధిత కుటుంబాన్ని ఆదుకోవడం మాకు హర్షదాయకం. ఆ కుటుంబం తరపున, మా నియోజకవర్గ ప్రజల తరపున సీఎం కు హృదయపూర్వక ధన్యవాదాలను తెలియజేశారు.

## రూప్‌చంద్ ధర ఢమాల్ ! కనిష్ఠ స్థాయికి ధర.. కేజీ రూ.80

### మేతలు, లీజులు కూడా రాని చేపల సాగు

### కేజీకి రూ.35 వరకు నష్టం

### జూన్ చివరి నుంచి ధర పతనం ప్రారంభం

### చేపల మేత పంపిణీకి వెనుకాడుతున్న ఫీడ్ కంపెనీలు

### సొమ్ము కడితేనే చేపల మేత దిగుమతి

### అక్కరకు రాని చేపల సాగు



**నమస్తే హైదరాబాద్ :** కోస్తా తీర ప్రాంతంలో చేపల సాగులో ప్రధానంగా రూప్‌చంద్ ధర అత్యంత కనిష్టసా?యికి చేరుకుంది. గత దశాబ్ద కాలంలో ఎన్నడూ ఈ ధర పలకలేదని ఈ ధర వల్ల రూప్‌చంద్ సాగు చేసే రైతులు తీవ్రనష్టాలలో కూరుకుపోతున్నారు. సాగు కష్టమవుతోందని, కనీసం మేతలు, లీజులు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. చేపల మేతలు అందించే ఫీడ్ కంపెనీలు సొమ్ము కడితేనే అందిస్తామని చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

కనిష్ట స్థాయికి రూప్‌చంద్ ధర

ఈ సంవత్సరం జూన్ చివర నుంచి రూప్‌చంద్ ధర పతనం కావడం ప్రారంభమైంది. రైతు వద్ద రూ.114%-% 115 పలికిన చేప ధర పతనమవుతూ ప్రస్తుతం గత ఐదేళ్లలో కనిష్ట స్థాయి రూ.80కు దిగజారింది. ఇప్పుడున్న మార్కెట్ విశ్లేషకుల అంచనా ప్రకారం ఈ ధర ఇంకా పతనమయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇదే జరిగితే గోదావరి, కృష్ణా ఆయకట్టు ప్రాంతంలో ఇకమీదట చేపల చెరువుల జోలికి వెళ్లేలేని పరిస్థితి దాపరిస్తుందని వాపోతున్నారు.

తయారీలోనే రూ.15 నష్టం

ఈ సంవత్సరం జూలై ప్రారంభం నుంచి రూప్‌చంద్ చేప ధర పతనం అవుతోంది. ముఖ్యంగా జూన్ 15న కేజీ రూప్‌చంద్ ధర రూ.114 ఉండగా ప్రస్తుతం అక్టోబరుకు రూ.80 కనిష్ట ధరకు చేరింది. ఒక కేజీ?కి సుమారు రూ.40 రైతు నష్టపోతున్నాడు. రైతుకు చేప తయారీకి కేజీకి రూ.95 నుంచి రూ.100 వరకు రైతుకు ఖర్చు అవుతుండగా లాభం లేకపోగా తయారీలోనే సుమారు రూ.15 నష్టపోతున్నాడు. ఒక లారీ పది టన్నుల సరుకు పడితే రైతుకు సుమారు రూ.1.5 లక్షలు నష్టం వస్తోంది. ఈవిధంగా ఉంటే రైతు పరిస్థితి ఏమి కావాలని ఆందోళన చెందుతున్నారు. కనీస పెట్టుబడులు రాకపోతే ఎలా అని ఆవేదన చెందుతున్నారు.

వెనుకాడుతున్న ఫీడ్ కంపెనీలు, డీలర్లు

రూప్‌చంద్ చేప ధర కనిష్ట స్థాయికి చేరడంతో చేపలు పట్టడానికి రైతుల ముందుకు రావడం లేదు. గత సంవత్సర కాలం నుంచి చేపల చెరవులకు మేతల పెట్టుబడులు పెడుతున్న ఫీడ్ కంపెనీలు, డీలర్లు ఇంకా పెట్టుబడులు పెట్టలేక ఇబ్బందులు పడుతూ వెనుకంజ వేస్తున్నారు. ఫీడ్ కంపెనీలు, డీలర్లు మేతకు అరువులు పెట్టలేక సొమ్ము చెల్లిస్తేనే మేత పంపుతామని చెబుతున్నారు. ఇప్పటికే తాము చాలా సొమ్ము అరువుగా ఇచ్చామని ఇక ఇవ్వలేమని సొమ్ము చెల్లిస్తేనే మేతలు పంపగల మని తేల్చి చెబుతున్నారు. ఈ క్రమంలో రెండు రోజుల కొకసారి మేత చల్లాల్సి వస్తుందని, ఈవిధంగా అయితే చేప పెరుగుదల వెనక్కి పోతుందని భయాందోళన చెందుతున్నారు.

ధర పతనానికి కారణాలు

ఇటీవల ముగిసిన దసరా నవరాత్రులు, దీపావళి.. ప్రస్తుత కార్తీక మాసం పండుగల ప్రభావంతో రూప్‌చంద్ ధర తగ్గడానికి కారణమని ట్రేడర్స్ చెబుతున్నారు. మరో రెండు మూడు నెలలు ఇదే పరిస్థితి ఉండవచ్చని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఓ వైపు పెరుగుతున్న చేపల సరుకు టన్నేజి పెరగడంతో మార్కెట్‌పై విపరీతమైన ఒత్తిడి పడుతోంది. మార్కెట్‌కు వస్తున్న సరుకు ఎక్కువగా ఉండడం వల్ల ధర తగ్గుతుంది. ఆక్వా రంగం అత్యున్నత స్థాయిలో ఉన్నప్పుడు మేతలు, మందులకు జీఎస్టీ పేరుతో కోట్లలో రాబడి సంపాదించినా ప్రభుత్వం ప్రస్తుతం నష్టాల్లో ఉన్న రైతును ఆదుకోవడానికి ముందుకు రాకపోవడం శోచనీయం .

ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలి

గత కొంత కాలంగా రూప్‌చంద్ ధర పతనం రైతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా కేజీ రూప్ చంద్ ధర రూ.80 నుంచి రూ.82 మధ్య కొనుగోలు చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఒక కేజీ రూప్‌చంద్ చేప తయారీకి సుమారు రూ.90%-%95 వరకు ఖర్చు అవుతుండడంతో రైతు నష్టానికే పట్టుబడులు పట్టాల్సివస్తోంది. ప్రభుత్వం ట్రేడర్స్‌తో చర్చలు జరిపి గిట్టుబాటు ధరకు చర్యలు తీసుకోవాలి.

మేకా వెంకట రమణ, ఆక్వా రైతు, పెదనింద్రకొలను

ఫీడ్ ధరలు తగ్గించాలి. ఇటీవల కాలంలో ధర బాగా పతనం కావడంతో గిట్టుబాటు కావడం లేదు. ఈ ధరకు కనీసం మేత రేట్లు, లీజులు రావడం లేదు. కరోనా సమయంలో కూడా ఇంత తక్కువ ధర లేదు. డీలర్లు మేతలు అందింలేక పోతున్నారు. ప్రభుత్వ పెద్దలు ఫీడ్ కంపెనీలతో చర్చించి ఫీడ్ ధరలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలి. ఒడిశా రాష్ట్రం చెరువుల తవ్వకానికి రైతుకు సబ్సిడీలు అందించి పోత్సహిస్తోంది. ప్రభుత్వం ఆక్వా రంగాన్ని ఆదుకోవాలని లేకపోతే రోడ్డున పడాల్సిన పరిస్థితి నెలకొంది.

## గంటకు 350 కి.మీ వేగాన్ని తట్టుకునేలా రైలు మార్గాలు

**నమస్తే హైదరాబాద్ :** ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల మీదుగా అధునాతనమైన టెక్నాలజీతో హైస్పీడ్ రైల్వే లైన్ నిర్మించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి. బుధవారం రైల్ ఇండియా అండ్ ఎకనామిక్ సర్వీస్ (రైట్స్) అనే సంస్థ ప్రాజెక్టు రూపంలో విడుదల చేసింది. రెండు తెలుగురాష్ట్రాలు మీదుగా 350 కిలోమీటర్ల వేగంతో వెళ్లే దిశగా రెండు హైస్పీడ్ రైలు మార్గాలను నిర్మించనున్నట్లు తెలుస్తోంది. హైదరాబాదు- బెంగళూరు (605కి.మీ), హైదరాబాదు- చెన్నై (760కి.మీ) దిశగా రూపకల్పన చేశారు.

తెలంగాణ, ఏపీ, కర్ణాటక మీదుగా..

హైదరాబాదు- బెంగుళూరు రైలు మార్గం తెలంగాణ, ఏపీ, కర్ణాటక రాష్ట్రాల మీదుగా.. హైదరాబాదు- చెన్నై రైలు మార్గం తెలంగాణ, ఏపీ, తమిళనాడు మీదుగా నిర్మించనున్నారు. ప్రస్తు త రైలు ట్రాక్‌పై 130కి.మీ వేగంతో మాత్రమే వెళ్తున్నాయి. ఈ నేపథ్యంలో పున:పరిశీలన చేసి నూతన విధానంలో రైల్వేశాఖ ప్రత్యేక హైస్పీడ్ రైలు మార్గాలకు శ్రీకారం చుట్టినట్లైంది.

వివిధ పనులకు అంచనా..

ఉమ్మడి కర్నూలు జిల్లా మీదుగా వెళ్లే హైదరాబాదు- బెంగళూరు లైన్ 605 కి.మీలకు రూ. 2.38 లక్షల కోట్లు, అదేవిధంగా హైదరాబాదు- చెన్నై లైన్ 760 కి.మీలకు రూ. 3.04 లక్షల కోట్లు అంచనా వేశారు. ఈ ప్రకారం.. హైదరాబాదు- బెంగళూరు లైన్ ఉమ్మడి కర్నూలు జిల్లాలో 46.56 కి.మీలు, నంద్యాల జిల్లాలో 37.3 కి.మీలు, ఉమ్మడి అనంతపురం జిల్లాలో 86.6 కి.మీలు, శ్రీ సత్యసాయి జిల్లాలో 79.08 కి.మీ మేర నిర్మాణం కానుంది. 988.82 హెక్టార్ల భూమి అవసరం కానుంది. కర్నూలు జిల్లాలో 139.68 హెక్టార్లు, నంద్యాల జిల్లాలో 111.9 హెక్టార్లు కేటాయించాల్సి ఉంది.

రైలు రూట్ ఇలా.. హైదరాబాదు- బెంగుళూరు హైస్పీడ్ రైలు మార్గం రూపొందించిన ప్రకారం.. హైదరాబాదు ఎయిర్‌పోర్ట్, భరత్ సీటీ, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్, ఉమ్మడి కర్నూలు జిల్లాలోని కర్నూలు, నంద్యాల జిల్లాలోని డోన్, అనంతపురం జిల్లాలోని గుత్తి, అనంతపురం, హిందూపురం, కర్ణాటకలోని అలిపుర, దేవనహళ్లి మీదుగా సదరు లైన్ నిర్మించనున్నారు. హైదరా బాదు-చెన్నై లైన్ హైదరాబాదు, శంషాబాద్, భరత్‌సీటీ, ఏపీలోని డచ్చిపల్లి, నంబూరు, గుంటూరు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడురు, తిరుపతి, (ఎయిర్‌పోర్ట్) చెన్నై ఐటర్‌రింగ్‌రోడ్, చెన్నై స్టేషన్ల మీదుగా ఏర్పాటు చేయనున్నారు. ఇదే క్రమంలో ఏపీలోని పల్నాడు, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల మీదుగా వెళ్లనుంది.

ఒక్కొక్క రైల్వేసేషన్‌కు 50 ఎకరాలు.. హైస్పీడ్ రైల్వే నిర్మాణాల్లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టిసారించి త్వరలోనే సదరు పనులకు సంబంధించి అడుగులు వేయనున్నారు. రైలు మార్గాల భూమి అనుకూలమైన అలైన్‌మెంటు గుర్తింపు పక్రియ, ఎక్కడ ఏ స్టేషన్ నిర్మించాలి..? అనే విషయాలపై నిర్ణయం తీసుకుంటారు. ఒక్కొక్క రైల్వేస్టేషన్ నిర్మాణానికి 50 ఎకరాల చొప్పున భూమి సేకరణ చేయడంతో పాటు అవసరమయ్యే మౌళిక సదుపాయా లకోసం సమగ్ర సర్వే, నిర్మాణాల కోసం సమన్వయంలో రైల్వే, ప్రభుత్వం అడుగులు వేయనుంది. ఏది ఏమైనా సదరు రైలు మార్గం సాకారమైతే ఉమ్మడి కర్నూలు, అనంతపురం జిల్లాలో బుల్లెట్ రైళ్ల యోగం పట్టనుంది.

# సినిమా



## రేణూ దేశాయ్ నిజంగానే సన్యాసం తీసుకుంటుందా?

ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటోంది నటి రేణూ దేశాయ్. సామాజిక సేవా కార్యక్రమాలతో బిజీ బిజీగా ఉంటోంది. అయితే ఇటీవల ఆమె చేసిన కొన్ని కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి. తనకు ఆధ్యాత్మిక భావం ఎక్కువని, సన్యాసం తీసుకుంటానని వ్యాఖ్యానించింది. ఈ వ్యాఖ్యలు ఒక్కసారిగా వైరలయ్యాయి. సోషల్ మీడియాలోనూ, మెయిన్ స్ట్రీమ్ మీడియాలోనూ రేణూ కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి. అయితే తాజాగా రేణూ దేశాయ్ తన సోషల్ మీడియా ఖాతాలో మరో వీడియోను పోస్ట్ చేసింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సన్యాసం తీసుకుంటానంటూ తాను చేసిన కామెంట్స్‌పై మరోసారి స్పందించింది. ' ఇలాంటి వీడియో ఒకటి చేయాల్సి వస్తుందని నేను అనుకోలేదు. ఇటీవల దీపావళి ఇంటర్వ్యూలో ఒక యాంకర్ నెక్ట్స్ ఏంటి అని అడిగింది. దానికి నేను సరదాగా సన్యాసం తీసుకుంటా అని ఆన్సరిచ్చాను. అంతే కానీ ఇప్పటికిప్పుడు సన్యాసం తీసుకుంటానని ఎక్కడా చెప్పలేదు. దీనిని ఇప్పుడు పెద్ద సెన్సేషన్ చేశారు. నా ఫ్రెండ్స్, బంధువులు కాల్ చేసి ఈ విషయం గురించి అడుగుతున్నారు. అసలు రేణూ దేశాయ్ కు ఏమైంది? బాగానే ఉందా? అని అడుగుతున్నారు. నాకు ఇద్దరు పిల్లలున్నారు. ఆద్య టెన్త్ క్లాస్ చదువుతోంది. అకీరాను కూడా సెటిల్ చేయాల్సి ఉంది. వారి బాధ్యత ఇప్పుడు నాపై ఉంది. ఇప్పుడైతే నేను సన్యాసం తీసుకోను. నా వయసు 55 నుంచి 60 వచ్చినప్పుడు ఆలోచిస్తాను. నాకిప్పుడు దేవుడి కంటే నా పిల్లలే ముఖ్యం' అని ఫుల్ క్లారిటీ ఇచ్చింది రేణూ దేశాయ్. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది.కాగా 2023 లో రవితేజ నటించిన టైగర్ నాగేశ్వర రావు సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చింది రేణూ దేశాయ్. అయితే దీని తర్వాత మరో సినిమాలో నటించలేదీ అందాల తార. అదే సమయంలో సామాజిక సేవా కార్యక్రమాలతో బిజీ బిజీగా ఉంటోంది మహిళలు, చిన్నారులు, మూగజీవాల సమస్యల పట్ల తన గళాన్ని వినిపిస్తోంది. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక స్వచ్ఛంద సేవా సంస్థ (%చీ+హా%)ను కూడా ప్రారంభించింది.





## రోజుకు ఒక యాపిల్ తింటున్నారా..? శరీరంలో జరిగేది తెలిస్తే..

రోజుకో యాపిల్ తింటే డాక్టర్ తో పని ఉండదనేది మనం తరచూగా వింటూ ఉంటాం. కానీ, మీరు నిజంగా దీన్నీ ట్రై చేశారంటే ఆ అద్భుతాన్ని అనుభవిస్తారు. రోజుకో యాపిల్ తింటే శరీరంలో జరిగే మ్యాజిక్ లాంటి మార్పును మీరు గమనిస్తారు. యాపిల్ ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుచేస్తుంది. ఇది దీర్ఘకాలిక మలబద్ధక సమస్యను కూడా తగ్గిస్తుంది. యాపిల్‌లో విటమిన్ %జ% ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. యాపిల్ రెగ్యులర్‌గా తింటే రక్తపోటు కూడా అదుపులో ఉంచుంతుంది. ప్రతిరోజూ యాపిల్ తినడం వల్ల మెరిసే చర్మం సొంతం చేసుకోవచ్చు. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. రోజుకో యాపిల్ తినటం వల్ల ఎలాంటి రోగాలు దూరం చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం..యాపిల్ పండ్లలో పెక్టిన్ అనే ఫైబర్ ఉంటుంది. ఇది ప్రీ బయోటిక్‌గా పనిచేస్తుంది. అందువల్ల జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బాక్టీరియా పెరుగుతుంది. దీంతో జీర్ణవ్యవస్థ పనితీరు సరిగ్గా ఉంటుంది. యాపిల్‌లో ఉండే ఫైటోకెమికల్స్ గుండె సంబంధిత వ్యాధులను తగ్గిస్తుంది. అంతేకాదు ఇది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను నివారిస్తుంది. యాపిల్‌లో క్యాలరీలు కూడా తక్కువగా ఉంటాయి. కాబట్టి బరువు కూడా పెరగరు.

యాపిల్ పండును రోజుకు ఒకటి తినడం వల్ల శరీరంలోని కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా హార్ట్ ఎటాక్ రాదు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రోజూ తినడం వల్ల శరీరంలోని కొవ్వు కరిగిపోతుంది. పొట్ట కొవ్వు కరుగుతుంది. డయాబెటిస్ రాకుండా యాపిల్ పండ్లు మనల్ని రక్షిస్తాయి. రోజుకు ఒక యాపిల్‌ను తినడం వల్ల జ్ఞాపకశక్తి సైతం పెరుగుతుంది. దీంతో మెదడు యాక్టివ్‌గా ఉంటుంది.యాపిల్ పండ్లు ఊపిరితిత్తుల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. యాపిల్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఊపిరితిత్తులు డ్యామేజ్ అవకుండా చూస్తాయి. ఊపిరితిత్తుల్లో పేరుకుపోయే కఫాన్ని కరిగిస్తాయి. రోజుకో యాపిల్ తినడం వల్ల కంటి చూపు మెరుగు పడుతుంది. యాపిల్ పండ్లలో విటమిన్ ఎ సమృద్ధిగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే కళ్లలో శుక్లాలు అనే సమస్య రాకుండా చూసుకోవచ్చు.

దీంతోపాటు ఫ్రీ ర్యాడికల్స్‌ను నాశనం చేస్తాయి. దీని వల్ల క్యాన్సర్ వంటి వ్యాధులు రావు. అలాగే దగ్గు, జలుబు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఒత్తిడి, ఆందోళన నుంచి బయట పడవచ్చు. మనస్సు ప్రశాంతంగా మారుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు.



## మీ గోళ్లు ఇలా మారుతున్నాయా? ఈ వ్యాధులకు సంకేతాలు..!

మీ గోళ్లలో ఏమి దాగి ఉందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? నిజానికి, వైద్యులు నాలుక నుండి అనేక వ్యాధులను గుర్తించగలిగినట్లే మీ గోళ్లు కూడా మీ ఆరోగ్యానికి అద్దం. లోపలి నుండి బలంగా, మెరుస్తూ ఉండే గోళ్లను ఆరోగ్యకరమైనవిగా పరిగణిస్తారు. కానీ వాటిలో ఏదైనా మార్పు లేదా బలహీనత ఉంటే అది అనేక వ్యాధులకు సంకేతం కావచ్చు. శరీరంలో పోషకాహార లోపం ఉన్న వెంటనే మొదటి ప్రభావం గోళ్లపై కనిపిస్తుంది. అవి విరగడం, పొట్టు తీయడం లేదా తెల్లటి మచ్చలు కనిపించడం ప్రారంభిస్తాయి. శరీర పోషకాహారం సరిగ్గా లేకపోతే మొదట అలాంటి సంకేతాలు కనిపిస్తాయని ఆయుర్వేదం, శాస్త్రం రెండూ నమ్ముతాయి.గోళ్ళపై వ్యాధుల సంకేతాలు:

1. పెళుసుగా ఉండే గోర్లు: హెల్త్‌లైన్ ప్రకారం, గోళ్ల సమస్యలలో అత్యంత సాధారణమైన వాటిలో ఒకటి పెళుసుగా ఉండే గోళ్లు. మీ గోళ్లు గరుకుగా, చీలిపోయినప్పుడు లేదా సులభంగా విరిగిపోయినప్పుడు అది పెళుసుగా ఉండే గోళ్లకు సంకేతం. దీనిని వైద్యపరంగా ఒనికోస్చిజియా అని పిలుస్తారు. ఈ పరిస్థితి సాధారణంగా గోళ్ల తడి, పొడి స్థితిలో పదేపదే మార్పుల వల్ల వస్తుంది. కొన్ని సందర్భాల్లో పెళుసుగా ఉండే గోళ్లు హైపోథైరాయిడిజం లేదా ఐరన్ లోపానికి సంకేతం కావచ్చు. దీనికి చికిత్స చేయడానికి మీరు ఆల్ఫా హైడ్రాక్సీ ఆమ్లాలు లేదా లానోలిన్ కలిగిన లోషన్లను ఉపయోగించవచ్చు. పాత్రలు కడుక్కోనేటప్పుడు లేదా నీటికి సంబంధించిన ఇతర పనులు చేసేటప్పుడు చేతి తొడుగులు ధరించడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

2. మృదువైన గోర్లు: మృదువైన గోర్లు సులభంగా విరిగిపోతాయి లేదా విరిగిపోయే ముందు వంగిపోతాయి. అధిక తేమకు గురికావడం లేదా రసాయనాలను అధికంగా ఉపయోగించడం వల్ల ఇది జరుగుతుంది. డిటర్జెంట్లు, క్లీనింగ్ ఏజెంట్లు, నెయిల్ ట్రీట్‌మెంట్లు, నెయిల్ పాలిష్ లేదా పాలిష్ రిమూవర్‌లను అధికంగా ఉపయోగించడం వల్ల ఇది సంభవించవచ్చు. బి విటమిన్లు, కాల్షియం, ఐరన్, కొవ్వు ఆమ్లాల లోపాలు కారణం కావచ్చు. దీనిని నివారించడానికి మీ గోళ్లపై రసాయనాలను వాడటం మానేయండి. అదనంగా కాల్షియం, బి విటమిన్లు లేదా మల్టీవిటమిన్ సప్లిమెంట్లను తీసుకోవడం గురించి ఆలోచించండి.

## ఐసీసీ మహిళల ప్రపంచ కప్‌లో పాక్ ఘోర పరాభవం.. చర్యలకు సిద్ధమైన పీసీబీ

ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025లో పాకిస్తాన్ మహిళల క్రికెట్ జట్టు ప్రదర్శన చాలా పేలవంగా ఉంది. ఒక్క మ్యాచ్ కూడా గెలవలేకపోయిన ఈ జట్టు ప్రదర్శనపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దక్షిణాఫ్రికాతో జరిగిన ఆరవ మ్యాచ్‌లో కూడా పాకిస్తాన్ 150 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. దీనితో వారు సెమీఫైనల్ రేసు నుండి కూడా నిష్క్రమించారు. ఇప్పుడు జట్టు అక్టోబర్ 24న కొలంబోలో తమ చివరి మ్యాచ్‌లో శ్రీలంకతో తలపడనుంది. ఈ మ్యాచ్‌కు ముందు పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఒక పెద్ద నిర్ణయం తీసుకుంది.పాకిస్తాన్ మహిళల క్రికెట్ జట్టు పనితీరును సమీక్షించడానికి పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ మొహసిన్ నఖ్వీ కఠినమైన వైఖరిని అవలంబించారు. టీం మేనేజ్ మెంట్ , వ్యూహాలను పరిశీలించాలని నఖ్వీ ఆదేశించారు, ఇందులో పెద్ద మార్పులు కూడా ఉండవచ్చు. స్పిన్ పరిస్థితులలో జట్టు మెరుగ్గా రాణిస్తుందని అంచనా వేసినప్పటికీ, ఆ అంచనాలను అందుకోలేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు మహిళా విభాగం అధిపతి రఫియా హైదర్, ఈమె లాహోర్‌కు మాజీ డిప్యూటీ కమిషనర్, క్రికెట్ అనుభవం లేని అధికారి. పాకిస్తాన్ జట్టు ఈ టోర్నమెంట్‌లో ఇప్పటివరకు 6 మ్యాచ్‌లు ఆడింది, అందులో 4 మ్యాచ్‌లలో ఓడిపోయింది, 2 మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయ్యాయి. పాకిస్తాన్ ప్రారంభ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ చేతిలో 7 వికెట్ల తేడాతో ఓడిపోయింది. అదేవిధంగా, భారత్ వారిని 88 పరుగుల తేడాతో ఓడించింది. దీని తర్వాత పాకిస్తాన్ ఆస్ట్రేలియా చేతిలో 107 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. ఆపై ఇంగ్లాండ్?తో జరిగిన మ్యాచ్ వర్షంలో కొట్టుకుపోయింది, అయితే, ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్‌కు గెలిచే గొప్ప అవకాశం ఉంది. వారు మ్యాచ్‌లో చాలా ముందున్నారు. ఇంగ్లాండ్ తర్వాత న్యూజిలాండ్?తో జరిగిన మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దయ్యింది, ఆపై దక్షిణాఫ్రికా వారిని ఓడించి సెమీఫైనల్ రేసు నుండి బయట పడేసింది.పాకిస్తాన్ మాజీ కెప్టెన్ జావేరియా ఖాన్ కూడా జట్టు బ్యాటింగ్‌ను విమర్శించారు. జావేరియా మాట్లాడుతూ.. 'బ్యాట్స్‌మెన్ రాణించలేకపోయారు, కానీ బౌలర్లు ఆస్ట్రేలియా, భారత్, ఇంగ్లాండ్‌లను కూడా కష్ట పరిస్థితుల్లోకి నెట్టగలిగారు కానీ పని పూర్తి చేయలేకపోయారు. బంగ్లాదేశ్‌తో జరిగిన ప్రారంభ మ్యాచ్‌లో ఓటమి కారణంగా ఆటగాళ్ల ఆత్మవిశ్వాసం దెబ్బతిందని నేను భావిస్తున్నాను' అని అన్నారు.




## ఆసియా కప్ ట్రోఫీ వివాదంలో బీసీసీఐ కీలక అడుగు..

ఆసియా కప్ ట్రోఫీ వివాదం ఎప్పుడు పరిష్కారమవుతుందో చెప్పడం కష్టమే. ఎందుకంటే మీడియా నివేదికల ప్రకారం బీసీసీఐ మొహసిన్ నఖ్వీ డిమాండ్‌ను తిరస్కరించింది. ఏసీసీ, పీసీబీ చైర్మన్ మొహసిన్ నఖ్వీ మాట్లాడుతూ.. బీసీసీఐ లేదా టీమిండియాకు చెందిన ఏ ఆటగాడైనా దుబాయ్?లో ఏసీసీ అధ్యక్షుడి చేతుల మీదుగా ట్రోఫీని తీసుకోవచ్చని అన్నారు. అయితే టీమిండియా ఇప్పటికే నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని స్వీకరించడానికి నిరాకరించింది.ఇండియా టుడే వర్గాల ప్రకారం.. బీసీసీఐ ఒక అంతర్గత వ్యక్తి ద్వారా తెలిపిన సమాచారం మేరకు.. ఆసియా క్రికెట్ కౌన్సిల్ చైర్మన్ మొహసిన్ నఖ్వీ మొండితనాన్ని చూసిన తర్వాత భారత క్రికెట్ నియంత్రణ మండలి ఈ సమస్యను ఐసీసీ సమావేశంలో లేవనెత్తనుంది. భారత బోర్డు మొహసిన్ నఖ్వీ సలహాను అంగీకరించదని ఆ వర్గాలు తెలిపాయి. ఐసీసీ సమావేశం సెప్టెంబర్ 4-7 వరకు దుబాయ్‌లో జరగనుంది.

దీనికి ముందు సెప్టెంబర్ 30న ఏసీసీ సమావేశం జరిగింది. ఇందులో బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా మొహసిన్ నఖ్వీ చర్యపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆసియా కప్ ట్రోఫీ ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదని, దాని అసలు హక్కుదారు టీమిండియానే అని రాజీవ్ శుక్లా అన్నారు.ఇటీవల బీసీసీఐ మొహసిన్ నఖ్వీకి ఈ-మెయిల్ ద్వారా టీమిండియాకు ట్రోఫీని అందజేయాలని అభ్యర్థించింది. దీనిపై భారత బోర్డు కార్యదర్శి దేవ్‌జీత్ సైకియా మాట్లాడుతూ, నఖ్వీ దీనిపై ఎలాంటి స్పందన ఇవ్వకపోతే బీసీసీఐ ఈ విషయాన్ని ఐసీసీకి తీసుకువెళ్తుందని అన్నారు.

సమాచారం ప్రకారం, బీసీసీఐ హెచ్చరికకు సమాధానంగా నఖ్వీ ట్రోఫీని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని, అయితే దీని కోసం ఒక ట్రోఫీ ప్రజెంటేషన్ వేడుకను నిర్వహించాలని కండీషన్ పెట్టాడు, అందులో ఆయన స్వయంగా భారత జట్టుకు ట్రోఫీని అందజేస్తారని తెలిపాడు. అయితే ఇప్పుడు బీసీసీఐ ఈ డిమాండ్‌ను తిరస్కరించింది. ప్రస్తుతం ఆసియా కప్ ట్రోఫీ దుబాయ్‌లోని ఆసియా క్రికెట్ కౌన్సిల్ కార్యాలయంలో ఉంచారు.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..